# ఎల్లో సింగం
## YELLOW SINGAM





డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 236 | పేజీలు 14 | వెల 4/- | శుక్రవారం 15 ఆగష్టు 2025


# నేటినుంచే 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్

- స్త్రీ శక్తి తో ఉచిత బస్ ప్రయాణం ప్రారంభం
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా 'స్త్రీ శక్తి' పథకం ఆవిష్కరణ
- మహిళల కోసం మైలురాయి పథకం
- 2.62 కోట్ల మహిళలకు ప్రయాణంలో స్వేచ్ఛ
- రాష్ట్రవ్యాప్తంగా 74% బస్సుల్లో ఫ్రీ రైడ్
- ప్రభుత్వంపై రూ.1,942 కోట్ల భారం - కానీ ప్రజలకెంతో లాభం
- ఇప్పటికే: పింఛన్లు, దీపం, తల్లికి వందనం, అన్నదాత
- ప్రజల మాటల్లోనే.. రెట్టింపు సంక్షేమం - రెట్టింపు సంతోషం!



సూపర్ సిక్స్ హామీల అమలులో మరో కీలక అడుగుగా నేడు సీఎం చంద్రబాబు "స్త్రీ శక్తి" పథకాన్ని ప్రారంభించనున్నారు. దీనివల్ల 2.62 కోట్ల మంది మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా 74% ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి రానుంది. ప్రభుత్వం రూ.1,942 కోట్లు వెచ్చిస్తూ, మహిళల ఆర్థిక భారం తగ్గించేందుకు ఇది భారీ నిర్ణయం.




## దేశ ప్రజలకు సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**అమరావతి, ఆగస్టు 15(ఎల్లో సింగం) :**
దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం పంపారు. భారత్ అన్ని రంగాల్లో శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని, ఇలాంటి సమయంలో దేశ సమగ్రత, భద్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సంఘీభావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశపట్ల సేవా సంకల్పంగా మార్చుకోవాలని సూచించారు.

# స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లలో ఆదా



- ఈపీఎంఎస్‌తో విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గింపు
- ఏఐ ఆధారిత డిమాండ్ అంచనాలు
- పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- స్కోచ్ అవార్డు: నారావారిపల్లె సోలార్ రూఫ్‌టాప్ విజయంతో పతకం
- సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ మార్కెట్ నిర్వహణ మరింత సమర్థవంతం
- ఎనర్జీ పోర్ట్ ఫోలియో మేనేజ్మెంట్ సిస్టంపై సమీక్షించిన సీఎం చంద్రబాబు

## 2025లో రాష్ట్ర ఆదాయంలో
## 8% వృద్ధి లక్ష్యం

- ఆధునిక టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంతో పన్ను వసూళ్ల పర్యవేక్షణ
- జీఐఎస్ టెక్నాలజీతో భూమి వివరాల ల్యాండ్ మ్యాపింగ్
- కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై ప్రత్యేక దృష్టి
- ప్రజారోగ్యం, ఎక్సైజ్ ఆదాయం సమతుల్యం
- ఏఐతో పన్ను ఎగవేతలపై కఠిన చర్యలు
- పురపాలికల్లో ఆటో మ్యూటేషన్, జియో ట్యాగింగ్
- ఎలక్ట్రిక్ వాహనాల రాయితీల కొనసాగింపు
- ఎర్రచందనం, వెదురు వనరుల ద్వారా ఆదాయ వృద్ధి
- ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

# నీటి సంరక్షణే భవిష్యత్తు


- భూగర్భ జలాల పెంపుతో విద్యుత్ వ్యయం తగ్గింపు లక్ష్యం
- గ్రామీణ చెరువులు, కాల్వల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రైతులతో నేరుగా సమీక్ష




# జగన్ కోటపై పసుపు జెండా

పులివెందులలో టీడీపీ విజయ శంఖారావం

- డిపాజిట్ కోల్పోయిన వైసీపీ
- బ్యాలెట్ బాక్సుల్లో ప్రజల ఆవేదన
- ఓటమిపై జగన్ పాతపాటే
- టీడీపీకి పులివెందుల గెలుపు
- ఒంటిమిట్టలోనూ పసుపు జెండా
- వైసీపీ రీపోలింగ్ పిటిషన్ డిస్మిస్
- వివేకా కోసం ప్రజల వినతులు

# నేటినుంచే 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు



## సూపర్ సిక్స్ - సూపర్ హిట్

- **స్త్రీ శక్తి తో ఉచిత బస్ ప్రయాణం ప్రారంభం**
- **సీఎం చంద్రబాబు చేతుల మీదుగా 'స్త్రీ శక్తి' పథకం ఆవిష్కరణ**
- **మహిళల కోసం మైలురాయి పథకం**
- **2.62 కోట్ల మహిళలకు ప్రయాణంలో స్వేచ్ఛ**
- **రాష్ట్రవ్యాప్తంగా 74% బస్సుల్లో ఫ్రీ రైడ్**
- **ప్రభుత్వంపై రూ.1,942 కోట్ల భారం - కానీ ప్రజలకెంతో లాభం**
- **ఇప్పటికే: పింఛన్లు, దీపం, తల్లికి వందనం, అన్నదాత**
- **ప్రజల మాటల్లోనే.. రెట్టింపు సంక్షేమం - రెట్టింపు సంతోషం!**

**అమరావతి, ఆగస్టు 14(ఎల్లో సింగం):** సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్దమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ పిఎన్బిఎస్ లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన పథకాన్ని అమల్లోకి తెచ్చినట్టు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్ధమైంది. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్ వేర్ కూడా సిద్ధం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు మహిళలకు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్ల మంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### మహిళలకు తగ్గనున్న ప్రయాణ ఖర్చులు

స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం సుమారుగా రూ. 1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్టు అయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఇలాంటివి కండక్టర్లకు చూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్ లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలో తిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు.

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేసేందుకు వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోంది. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌తో పాటు ప్రతీ వర్గానికి, ప్రతీ ప్రాంతానికి, ప్రతీ కుటుంబానికి, ప్రతీ పౌరునికి సాయంగా నిలబడుతూ సంక్షేమ పాలనకే కొత్త నిర్వచనం ఇస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే 5 సంతకాలతో ప్రధాన హామీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం వాటిని అమల్లోకి తెచ్చింది.

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

'పేదల సేవలో' కార్యక్రమంలో 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటివద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చింది. మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో ఏడాదికి రూ.33,000 కోట్లు కేవలం పెన్షన్ల కోసమే ఖర్చు పెట్టడం లేదు. ఒక్క పింఛన్ల పంపిణీకే ఇప్పటికి రూ.40 వేల కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసింది. 'తల్లికి వందనం' పథకంతో రూ.10 వేల కోట్లతో ఒక్కో విద్యార్థికి రూ.15,000 చొప్పున మొత్తం 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేసింది. ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలున్నా... వారందరికీ పథకాన్ని వర్తింప చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని చెప్పినట్లుగానే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశారు. ప్రతీ రైతుకు మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశారు. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించారు. దీపం-2 పథకం ద్వారా ఉచిత సిలిండర్లు ఇచ్చి వంటింటి ఖర్చు తగ్గించారు. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారు. ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికి 2 కోట్ల రాయితీ సిలిండర్లు దీపం పథకం కింద ఇచ్చారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించారు. ఈ నెలాఖరుకు నియామకాలు పూర్తి చేస్తున్నారు. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేసిన ప్రభుత్వం... మరోవైపు పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చింది. ఇప్పటి వరకు 204 అన్నా క్యాంటిన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపారు.

### మొదటి నుంచి మహిళా సంక్షేమం

ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పథకాలు, కార్యక్రమాలు అమలు చేసింది. ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు అనేక కార్యక్రమాలు మహిళావర్గం కోసం అమలు చేస్తున్నారు. 1983లో పార్టీ పెట్టిన తర్వాత మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. 1986లో మహిళలకు ఆస్తిహక్కు తెచ్చారు. మహిళల కోసం పద్మావతీ మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్ హయాంలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చారు. చంద్రబాబు హయాంలో ప్రతి కి.మీ.కు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ.కు ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కి.మీ.కు ఒక హైస్కూల్, ప్రతి మండలానికో జూనియర్ కళాశాల, ప్రతి డివిజన్ కో ఇంజినీరింగ్ కాలేజి, ప్రతీ జిల్లాకో మెడికల్ కాలేజ్, వందలాది ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చి మహిళలకు విద్యను దగ్గర చేశారు. మహిళలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు - రివాల్వింగ్ ఫండ్ అందజేత వంటి కార్యక్రమాలతో ఆర్థికంగా వారిని నిలబెట్టారు. 1997లో బాలిక శిశు సంరక్షణ పథకం కింద పుట్టిన ఆడబిడ్డకు బ్యాంకులో రూ.5 వేలు డిపాజిట్ చేసి 12 ఏళ్లు వచ్చాక వడ్డీ సహా చెల్లింపు అనే కార్యక్రమాన్ని కూడా చంద్రబాబునాయుడు నాడు అమలు చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థినిలకు ఉమ్మడి రాష్ట్రంలోనే ఉచిత సైకిళ్ల పథకం అమలు చేశారు. 2014 తరువాత కూడా ఆ పథకాన్ని అమలు చేశారు. తద్వారా గ్రామాల్లో ఆడబిడ్డలు స్కూళ్లకు వెళ్లడానికి సౌకర్యం కల్పించారు. 2014 తరువాత మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, ఆత్మగౌరవం కింద మరుగుదొడ్లు మంజూరు చేశారు. అన్న అమృత హస్తం కింద గర్భిణిలకు, బాలింతలకు పౌష్టికాహారం ఇచ్చే కార్యక్రమం కూడా నాడు ప్రారంభించిందే. నవజాత శిశువులకు బేబీ కిట్లు, తల్లీ బిడ్డా ఎక్స్ ప్రెస్, బాలామృతం వంటి పథకాలతో తల్లులకు అండగా నిలిచారు. పెళ్లి కానుక వంటి పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లికి సహాయం చేశారు.

# ఈ రోజు నుంచే స్త్రీ శక్తి శ్రీకారం

- **స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా సీఎం ప్రారంభోత్సవం**
- **2.5 కోట్ల మహిళలకు రాష్ట్రంలో ఎక్కడైనా ఉచిత ప్రయాణం**
- **74% బస్సుల్లో పథకం అమలు, రూ.1,970 కోట్లు వ్యయం**
- **ఆధార్ లేదా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో ప్రయాణం సులభం**
- **సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి**

**అమరావతి, ఆగస్టు 14(ఎల్లో సింగం):** కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు నేడు



విజయవాడలో శ్రీకారం చుట్టనున్నారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాబాలో దాదాపు 50 శాతం మంది మహిళలే ఉన్నారని, వారి అభ్యున్నతిని, సంక్షేమాన్ని కాంక్షిస్తూ మరియు వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 'స్త్రీ శక్తి' పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కానుకకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారన్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 2.50 కోట్ల మంది రాష్ట్ర మహిళలు రాష్ట్రంలోని 74 శాతం బస్సుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కలుగుచున్నదన్నారు. ఇందుకై రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.1,970 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు పర్చేందుకు డ్రైవర్లు, కండక్టర్లకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఉచిత ప్రయాణం సందర్భంగా ఉండే రద్దీ దృష్ట్యా ప్రయాణీకులతో మర్యాదపూర్వకంగా ఎటువంటి వాగ్వివాదాలకు అవకాశాలు ఇవ్వకుండా నడుచుకోవలసినదిగా సూచించడం జరుగుచున్నదన్నారు. TIMs ద్వారా "జీరో ఫేర్" టికెట్‌ను ఏ విధంగా ఇవ్వాలో ట్రైనింగ్ ఇవ్వబడుచున్నదన్నారు. అన్ని TIMsలో Software update చేసి వాటిని ఏ విధంగా ఆపరేట్ చేయాలో తర్ఫీదు అందజేయడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. APSRTCకి మొత్తం 11,449 బస్సులు ఉన్నాయని, ఇందులో 8,458 బస్సులు (74%) - అంటే పల్లెవెలుగు (PVG), అల్ట్రా పల్లెవెలుగు (UPVG), సిటీ ఆర్డినరీ. ఎక్స్ ప్రెస్ (EXP), మరియు మెట్రో ఎక్స్ ప్రెస్ (M-EXP) బస్సులలో ఈ ఉచిత ప్రయాణ పథకం అమలుకానున్నదని మంత్రి తెలిపారు. స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకునే మహిళలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసి అని తెలిపేందుకై ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.

# 2025లో రాష్ట్ర ఆదాయంలో 8% వృద్ధి లక్ష్యం

## - ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- ఆధునిక టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టంతో పన్ను వసూళ్ల పర్యవేక్షణ
- జీఐఎస్ టెక్నాలజీతో భూమి వివరాల ల్యాండ్ మ్యాపింగ్
- కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై ప్రత్యేక దృష్టి
- ప్రజారోగ్యం, ఎక్సైజ్ ఆదాయం సమతుల్యం
- ఏఐతో పన్ను ఎగవేతలపై కఠిన చర్యలు
- పురపాలికల్లో ఆటో మ్యూటేషన్, జియో ట్యాగింగ్
- ఎలక్ట్రిక్ వాహనాల రాయితీల కొనసాగింపు
- ఎర్రచందనం, వెదురు వనరుల ద్వారా ఆదాయ వృద్ధి



**అమరావతి, ఆగస్టు 14(ఎల్లో సింగం) :** గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించాలని, సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. గురువారం ఆదాయార్జన శాఖలపై సచివాలయంలో అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని సూచించిన సీఎం.. రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటం వల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

### మద్య ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం

కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలును శాస్త్రీయంగా విశ్లేషించాలని... భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తించడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు చేయండంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

### ఈవీలకు రాయితీల కొనసాగింపు

భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈ-రిజిస్ట్రేషన్లు, బౌండరీలను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు.

### పురపాలికల్లో ఆటో మ్యూటేషన్

ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పోరేషన్లలో ఆటో మ్యూటేషన్ జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సీఎం సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ళ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయితీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందని... అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా చూడాలన్నారు.

# స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లలో ఆదా

- ఈపీఎంఎస్‌తో విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గింపు
- ఏఐ ఆధారిత డిమాండ్ అంచనాలు
- పంపైడ్ ఎనర్జీ, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- స్కోచ్ అవార్డు: నారావారిపల్లె సోలార్ రూఫ్‌టాప్ విజయంతో పతకం
- సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ మార్కెట్ నిర్వహణ మరింత సమర్థవంతం
- ఎనర్జీ పోర్ట్ ఫోలియో మేనేజ్మెంట్ సిస్టంపై సమీక్షించిన సీఎం చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 14(ఎల్లో సింగం) :** తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ చేసినప్పుడే వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఎనర్జీ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుపై సీఎం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఈపీఎంఎస్ విధానం సమర్ధంగా పనిచేస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. తద్వారా విద్యుత్ కొనుగోళ్లలో డిస్కంలు గణనీయంగా ఆదా చేయగలుగుతాయని తెలిపారు. ఇంట్రా డే, బ్లాక్ వైజ్ కొనుగోళ్ల ద్వారా డిస్కంలకు నిధులు ఆదా అవుతాయని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం ఏఐ ఆధారిత డిమాండ్ ఫోర్‌క్యాస్టింగ్, కెపాసిటీ ప్లానింగ్ టూల్స్‌ను ఉపయోగించి ఖచ్చితమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.

అలాగే రాష్ట్రంలోని వేర్వేరు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ప్రణాళికలు రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గత ఏడాది విద్యుత్ కొనుగోళ్లు, వచ్చే ఏడాది అవసరాల అంచనాలను విశ్లేషించి, మార్కెట్ కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు. ఈపీఎంఎస్ ద్వారా డిస్కంలు చేసే కొనుగోలు వ్యయంలో భారీగా ఆదా చేసే అవకాశం ఉన్నట్టు అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ లాంటి అధునాతన సాంకేతికత పరిజ్ఞానం ద్వారా డిమాండ్ ఫోర్‌కాస్టింగ్, యూనిట్ కమ్మిట్‌మెంట్, ధరల ఫోర్‌కాస్టింగ్, మార్కెట్ విశ్లేషణ, బిడ్ నిర్వహణ వంటి కీలక అంశాలలో ఈపీఎంఎస్ పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు.

### పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీపై దృష్టి

భవిష్యత్‌లో గ్రీన్ ఎనర్జీ అత్యంత కీలకంగా మారుతుందని... సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మిగులు విద్యుత్ నిల్వ సమస్యను పరిష్కరించడానికి బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులు కీలకమని, మార్కెట్ కొనుగోళ్లతో పోలిస్తే బ్యాటరీ స్టోరేజ్ కు ఎంత వ్యయం అవుతుందో పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా రూ.705 కోట్ల మిగులు సాధించినట్టు అధికారులు వివరించారు. విశాఖలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ద్వారా పరిశోధన, నైపుణ్యం, పరిశ్రమ-అకాడెమియా అనుసంధానం ద్వారా వినూత్నమైన మార్గాలను అన్వేషించాలని సూచించారు. డ్రోన్ ఆధారిత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మానిటరింగ్, ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఈ సమీక్షకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్ హాజరయ్యారు.

### సోలార్ రూఫ్ టాప్‌లో నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగ్రామం నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు దక్కింది. పీఎం సూర్యఘర్ పథకం అమలుకు పైలట్ పథకం కింద ఏ రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం, నారావారిపల్లి స్వర్ణ నారావారాపల్లి కింద తీసుకున్నారు. ఈ నాలుగు గ్రామాల్లోని 1600 ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని జనవరి 16వ సీఎం ఆదేశించారు...ఈమేరకు ఏప్రిల్ 18కి లక్ష్యం పూర్తైంది. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు స్కోచ్ గ్రూప్ నుంచి లేఖ అందింది. సెప్టెంబర్ 20న ఢిల్లీలో జరిగే స్కోచ్ సమ్మిట్‌లో అధికారులు అవార్డును అందుకోనున్నారు. సమీక్ష ముగిసిన అనంతరం విద్యుత్ శాఖ అధికారులు సీఎంకు స్కోచ్ అవార్డు గురించి తెలియజేశారు. స్కోచ్ అవార్డుతో పాటు ఈ యేడాది వచ్చిన అవార్డులను గురించి సీఎంకు సీఎస్ విజయానంద్ వివరించారు. ఈ అంశంపై అధికారులను అభినందించిన సీఎం రాష్ట్రవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని వేగవంతం చేయాలని సూచించారు. సీఎం అభినందించిన వారిలో ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోష్‌రావు, తదితరులు ఉన్నారు.

# నీటి సంరక్షణే భవిష్యత్తు

- ❑ సమర్థ నీటి నిర్వహణతో కరవును నివారించవచ్చు
- ❑ సాగునీటి శాఖలో ఇంజనీరింగ్ వ్యవస్థకు రీ-స్ట్రక్చరింగ్
- ❑ నీటి పాలనలో సాగు నీటి సంఘాల పాత్రను బలపరిచే దిశగా చర్యలు
- ❑ జిల్లాల నీటి నిర్వహణపై రేటింగ్ విధానం అమలు
- ❑ ఉత్తరాంధ్ర, వెలుగొండ, గాలేరు-నగరి ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- ❑ భూగర్భ జలాల పెంపుతో విద్యుత్ వ్యయం తగ్గింపు లక్ష్యం
- ❑ గ్రామీణ చెరువులు, కాల్వల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- ❑ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రైతులతో నేరుగా సమీక్ష



**అమరావతి, ఆగస్టు 14(ఎల్లో సింగం):**

నీటి వనరులను పూర్తి స్థాయిలో సంరక్షించినప్పుడే భూగర్భజలాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి సాగు నీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి నిర్వహణ, చివరి భూములకు నీరందించడం, సమర్థ నీటి వినియోగం వంటి అంశాలపై చర్చించారు. పాలకొల్లు నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."సమర్ద నీటి నిర్వహణతో రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగాం. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా కలిపి 82.29 శాతం మేర నింపుకోగలిగాం. ఎగువన నుంచి వస్తున్న వరదతో పాటు.. రాష్ట్రంలో పడుతున్న వర్షపు నీటిని సమర్ధంగా రిజర్వాయర్లకు మళ్లించడంలో ప్రభుత్వం సక్సెస్ అయింది. హంద్రీ-నీవా ద్వారా రాయలసీమలో ప్రాజెక్టులు నింపాం. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తాం. నీటిని ఒడిసి పట్టి ప్రాజెక్టులను ఏ విధంగా నింపామో.. ఇదే విధంగా గ్రామాల్లోని చెరువులను కూడా నీటితో నింపుకోవాలి. సాగు నీటి కాల్వలను, పంట కాల్వలను పరిరక్షించుకోవాలి. చెరువులు, కాల్వలను పరిరక్షించే పనుల్లో సాగు నీటి సంఘాలు భాగస్వామ్యం కావాలి. రైతుల భాగస్వామ్యం కోసమే సాగునీటి సంఘాలు పెట్టాం. కృష్ణా, గోదావరి నదుల్లో పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్తోంది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. వరదలు వస్తున్నా.. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాభావ పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి నీరు చేరేలా చూడాలి. ప్రతి ఎకరాకు నీరు అందించేలా నీటి నిర్వహణ చేసుకోవాలి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 38 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా భారీ ఎత్తున నీటిని నిల్వ చేసుకోవచ్చు. రైతుల కోసం, నీటి నిర్వహణ, పరిరక్షణ కోసం సాగునీటి సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీన్ని అదే స్ఫూర్తితో సాగునీటి సంఘాలు పని చేయాలి." అని చంద్రబాబు సూచించారు.

### నీటి నిర్వహణపై జిల్లాల వారీ రేటింగ్ ఇస్తాం

"రాష్ట్రంలో చెరువులు, కాల్వలు, చెక్ డ్యాముల పరిస్థితిని సాగు నీటి సంఘాలు పరిశీలించాలి. సాగునీటి సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా.. క్యాచ్మెంట్ ఏరియా బాధ్యతలను అప్పగిస్తాం. నీటి వనరుల సంరక్షణ నిమిత్తం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వచ్చే 10-15 రోజుల్లోగా చెరువలకు, కాల్వలకు, చెక్ డ్యాములకు మరమ్మత్తులు చేయాల్సి వస్తే త్వరితగతిన పూర్తి చేయాలి. వర్ష కాలంలో పడే నీటిని చెరువుల్లో నింపాలి. కాల్వల్లో పూడిక తీయాలి, పంట కాల్వల నిర్వహణ సరిగా ఉండాలి, వరద నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా కాల్వల నిర్వహణ చేపట్టాలి. చెరువులు, కాల్వలను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో.. నిర్వహరణ చేపట్టడమూ అంతే ముఖ్యం. గత ప్రభుత్వంలో కనీసం షట్టర్లు, గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదు. కాంట్రాక్టర్లు వాటిని సరి చేయడానికి ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఉండకూడదు. షట్టర్ల రిపేర్లు అనే మాటే ఉండకూడదు. అన్ని చెరువులు, లాకులు, కాల్వలు చెక్ చేసుకోవాలి. అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అనేది కూడా చూడాలి. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్స్ ఇస్తాం. ఇరిగేషన్ శాఖలోని ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-ఆర్గనైజ్ చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### భూగర్భ జలాల పెంపుతో అద్భుతమైన ఫలితాలు

"రాష్ట్రంలో 1000 టీఎంసీలు సర్ఫేస్ వాటర్ ఉండాలి... భూగర్భ జలాలు పెరగాలి. భూమిని జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు లేకుంటే.. వేయి అడుగుల లోతు నుంచి నీటిని తోడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీని వల్ల తాగడానికి ఉపయోగపడని ఫ్లోరైడ్ నీరు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే నీటిని తోడేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం కూడా అవుతుంది. సాగునీటి సంఘాలు భూగర్భ జలాలను పెంచే బాధ్యతనూ తీసుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 40 లక్షల ఎకరాల బోర్ వెల్స్ మీద ఆధారపడ్డాయి. రాష్ట్రంలోని 19 లక్షల బోర్లు ఉంటే.. వాటి కోసం రూ. 8250 కోట్లు విద్యుత్ ఖర్చు పెట్టాల్సి వస్తుంది. భూగర్భజలాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటే ఇందులో 50 శాతం ఖర్చును తగ్గించుకోవచ్చు. వర్షాకాలంలో ముందు భూగర్భ జలాలు మూడు మీటర్ల లోతున అందుబాటులో ఉండాలి. వర్షాకాలం తర్వాత ఎనిమిది మీటర్లకు తగ్గకుండా చూడాలి. ఈ విధంగా నీటిని సమర్థవంతంగా నిర్వహించుకుంటే కరవు నివారణ అనేదే ఉండదు. సాగు నీటి సంఘాలు అంటే నీటిని తీసుకోవడమే కాదు.. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి అంశాల పైనా సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. నదీ తీర ప్రాంతంలో ఉన్న కొన్ని జిల్లాల్లో భూగర్భ జలాలపై దృష్టి పెట్టడం లేదు. తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం వంటి జిల్లాల్లో భూగర్భ జలాలు మరింత పెరగాలి. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్సులో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్ కోటపై పసుపు జెండా

## - పులివెందులలో టీడీపీ విజయ శంఖారావం

- డిపాజిట్ కోల్పోయిన వైసీపీ
- బ్యాలెట్ బాక్సుల్లో ప్రజల ఆవేదన
- ఓటమిపై జగన్ పాతపాటే
- టీడీపీకి పులివెందుల గెలుపు
- ఒంటిమిట్టలోనూ పసుపు జెండా
- వైసీపీ రీపోలింగ్ పిటిషన్ డిస్మిస్
- వివేకా కోసం ప్రజల వినతులు





**అమరావతి, ఆగస్టు 14(ఎల్లో సింగం):**

మూడు దశాబ్దాలుగా వైఎస్సార్ కుటుంబం ఆధిపత్యం కొనసాగించిన పులివెందులలో, ఈసారి ప్రజలు తీర్పును మార్చారు. జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతా రెడ్డి 6035 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి డిపాజిట్ కోల్పోవడం ఆ పార్టీకి తీవ్ర మానసిక దెబ్బగా నిలిచింది.

**ఓటర్ల స్పష్టమైన తీర్పు వైసీపీకి సంకేతం.**


ఎన్నికలలో మొత్తం 10,070 ఓట్లకు గానూ 7,638 ఓట్లు పోలయ్యాయి. టీడీపీ అభ్యర్థికి 6,718 ఓట్లు వస్తే, వైసీపీ అభ్యర్థికి కేవలం 683 ఓట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన అభ్యర్థులకు మరియు నోటాకు కలిపి 239 ఓట్లు నమోదయ్యాయి. ఇది జగన్ కుటుంబ ప్రాబల్యం ఉన్న పులివెందులలోనే ప్రజలు వైసీపీపై తిరస్కార భావాన్ని వ్యక్తపరిచినట్లయింది.

**ఒంటిమిట్టలోనూ టీడీపీదే విజయం.**

పరస్పర సంబంధం ఉన్న ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానంలో కూడా టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇది కడప జిల్లాలో టీడీపీకి వచ్చే రోజులలో మరింత స్థిరతను అందించనున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు.

**బ్యాలెట్ బాక్సుల్లో ప్రజల వినూత్న స్పందనలు.**

ఈసారి ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరగడంతో, ఓటర్లు తమ అభిప్రాయాలను చెబుతూ చీటీలను కూడా బ్యాలెట్ బాక్సుల్లో వేసినట్లు వెల్లడైంది. "30 ఏళ్ల తర్వాత ఓటు వేసే అవకాశం వచ్చింది" అనే మెసేజ్ ప్రజాస్వామ్యానికి మళ్లీ ఊపిరి వచ్చినట్టు సూచిస్తోంది. "మా వివేకా సార్‌కి న్యాయం చేయండి" అనే చీటి తీవ్రంగా వైరల్ అయింది.




**రిపోలింగ్ పిటిషన్లపై హైకోర్టు తేల్చేసింది.**

వైసీపీ తరపున దాఖలైన రీపోలింగ్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల ప్రక్రియ క్రమబద్ధంగా జరిగిందని, దానిలో జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. ఇది టీడీపీ విజయం చట్టబద్ధంగా సరైనదేనని ధ్రువీకరించినట్లయింది.

**తప్పుడు వీడియోలతో వైసీపీ ప్రయత్నాలు బెడిసి కొట్టాయి.**

వైసీపీ నేత అంబటి రాంబాబు ఓ నకిలీ రిగ్గింగ్ వీడియోను పులివెందులది అంటూ పోస్టు చేశారు. కానీ అది పశ్చిమ బెంగాల్ ఎన్నికల సమయంలో తీసినదని నెటిజన్లు గుర్తించి తిప్పికొట్టారు. ఇది వైసీపీ అవస్థలు మరింత ప్రజల ముందుకు తీసుకొచ్చింది.

**ప్రజలలో మారిన వాతావరణం స్పష్టమవుతోంది.**

ఈ ఉప ఎన్నికలు కేవలం స్థానిక ఎన్నికలు కాదు, రాష్ట్ర ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ పునరుజ్జీవించిందనే సంకేతం. జగన్ రెడ్డి పునాదులు కదిలిపోయిన ఈ ఫలితాలు వచ్చే ఎన్నికలపై ప్రభావం చూపడం ఖాయం.

**ఓటమికి కారణం ఏదైనా కావచ్చు కానీ బాధ్యత వహించాలి.**

ఓటమిని అంగీకరించాల్సిన సమయమిది. కానీ వైసీపీ మళ్ళీ మళ్ళీ అవే పాత పాఠాలు పాడుతోంది. ఇదే ధోరణి కొనసాగితే ప్రజలు మరింతగా దూరం కావడం ఖాయం. ప్రజలు ఈసారి స్పష్టమైన తీర్పు ఇచ్చారు – స్వేచ్ఛగా ఓటు వేయాలనుకున్న వారికి మార్గం తెరిచారు.

# మహిళలకిచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం..

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**-నేటి నుంచే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి శ్రీకారం**
**-జిల్లాలో 350 బస్సులు సిద్ధం**
**- ప్రయాణ సమయంలో ప్రభుత్వ గుర్తింపు కార్డులు తప్పనిసరి**
**-మహిళా ఉద్యోగులకు కూడా ఉచిత ప్రయాణం**
**-అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం : మంత్రి సవిత**

పెనుకొండ : ఎల్లో సింగం

ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఉచితంగా ప్రయాణించ వచ్చునన్నారు. గురువారం పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇందుకోసం జిల్లాలో 350 బస్సులు సిద్ధం చేశామన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ వంటి అయిదుబస్సుల్లో మహిళలకు ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చునన్నారు. ప్రయాణ సమయంలో ఆధార్, ఓటర్, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపుకార్డులు తప్పనిసరిగావెంట తీసుకురావాలన్నారు. జిల్లాలో రోజుకు 35 వేల మంది మహిళలు ఉచిత ప్రయాణం సాగించే అవకాశ ముంద న్నారు.



ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.1900 కోట్లు, జిల్లాలో రూ.120 కోట్లు వ్యయం చేస్తోందన్నారు. ఉచిత ప్రయాణ పథకం మహిళా ఉద్యోగులకు కూడా వర్తింపజేశామన్నారు.మహిళా ఉద్యోగులకు కూడా వర్తింపజేశామన్నారు. అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రబాబు రుణం తీర్చుకుంటాం

**- చేనేతలకు ఉచిత విద్యుత్ అమలు పై నేతన్నల హర్షం**
**- మండపేట లో చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం**






చేనేతలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు తాము సర్వదా కృతజ్ఞులై ఉంటామని మండపేట నియోజకవర్గ చేనేతలు పేర్కొన్నారు. చేనేత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రకటించడంతో పాటు పలు వరాలు ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణం లో చేనేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత మండపేట 6వ వార్డు లోని చేనేతల కమ్యూనిటీ హాల్లో మండపేట నియోజకవర్గం లోని 7 చేనేత సొసైటీల కమిటీ సభ్యులు, చేనేతలతో సమావేశం నిర్వహించారు. మండపేట 6వ వార్డు కౌన్సిలర్ కాశీన కాశీ విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపించారు. గతం లో 100 యూనిట్లు దాటి ఒక్క యూనిట్ అదనంగా వచ్చినా మొత్తం 101 యూనిట్ లకు విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వచ్చేదన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 200 యూనిట్ ల వరకు ఉచితం చేస్తూ ఆపై వచ్చే యూనిట్ లకు మాత్రమే బిల్లు చెల్లిస్తే సరిపోయే విధంగా చట్టం చేయడం జరిగిందన్నారు. అలాగే గతంలో కేవలం మగ్గాలు ఉన్నవారికి మాత్రమే పథకాలు వర్తింపజేస్తే ప్రస్తుతం మగ్గలతో పాటు ఇతర చేనేత పని వార్లకు ప్రభుత్వ లబ్ధి వర్తింపజేయడం అభినందనీయమన్నారు. అలాగే పెండింగ్ త్రిఫ్ట్ బిల్లులు సైతం విడుదల చేసి తమను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. వీటితో చేనేత వస్త్రాల అమ్మకాలపై విధించే 5 శాతం జీఎస్టీ సైతం రద్దు చేసి చంద్రబాబు తమకు మరింత అండదండలు అందించారన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి చేనేత కుటుంబానికి 25 వేల రూపాయలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ రైతులు తరువాత ఆత్మహత్య ల రూపంలో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొనేది చేనేతలేన్నారు. సరైన లాభసాటిగా లేకపోవడంతో పలువురు ఈ వృత్తిని వదిలి ఇతర జీవనాధార మార్గాలను ఎంచుకుంటున్నారన్నారు. ఆ ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం చేతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిని అన్నివిధాల ఆదుకునే విధంగా పథకాలు రచిస్తోందన్నారు. చేనేతల ఇబ్బందులను గతంలో తాను మంత్రి లోకేష్ కు వివరించడం జరిగిందన్నారు. చేనేతలు మరింత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను వేగవంతంగా విడుదల చేసేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. ఏ సొసైటీ కి ఏ ఏ పథకం కింద ఎంతెంత నిధులు రావాల్సి ఉందోఏ సొసైటీ కి ఏ ఏ పథకం కింద ఎంతెంత నిధులు సాయంత్రం లోగా తనకు జాబితా అందించాలని సొసైటీ అధ్యక్షులకు సూచించారు. తెలుగుదేశం పార్టీ కి చేనేతలు ఎప్పుడూ ఊపిరి ల పని చేస్తారని, వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం చేనేతలు కరాచి సెంటర్ మీదుగా కలువపువ్వు సెంటర్ కి చేరుకుని అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, చేనేత సంఘాల నాయకులు కాదా ఏడుకొండలు, పేరిశెట్టి లాలయ్య, చింతా వీరభద్రేశ్వర రావు, బట్ట విశ్వనాథం, వాసా రవి కిరణ్, మండపేట నియోజకవర్గ 7 చేనేత సొసైటీ ల కార్యదర్శులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు

**-మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా స్త్రీ శక్తి పథకం**
**-స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని**

విజయవాడ, ఎల్లో సింగం

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమమే ఏకైక అజెండాతో సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న సాధించిన స్వాతంత్ర్యం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఇది ప్రజాస్వామ్య విలువల ఆధారంగా దేశ ప్రగతిని నిరంతరం కాపాడాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు, దేశవ్యాప్తంగా భారతీయ సోదర సోదరీమణులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు.అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు రూ.5 లకే భోజనం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసింది. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. ఈ ఏడాది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే స్త్రీ శక్తి పథకం ప్రారంభం కావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం అవకాశాన్ని స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని విజయవాడ పండిట్ నేహ్రూ బస్టాండ్ లో ప్రారంభించటం ఎంతో గర్వంగా వుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్థిక, స్త్రీ సాధికారత,



వ్యవసాయం, ఆహార భద్రత, రవాణా సౌకర్యాలు వంటి అనేక రంగాల్లో ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేయటం ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పడుతున్నాయని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# పలుగు, పార పట్టే ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందింది

**- ఏ రైతుని చూసినా సంతోషమే కనిపిస్తోంది.. పరిటాల సునీత**

**- రామగిరి మండల కేంద్రంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ**

**- వందలాదిగా పాల్గొన్న రైతులు.. చిరుజల్లుల మధ్యనే సాగిన ప్రదర్శన**

**- పులివెందుల ఫలితాలు చూసి పులి.. పిల్లి అయినట్టుందన్న సునీత**

పలుగు, పార పట్టి కష్టపడి పొలంలో పని చేసే ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులు ట్రాక్టర్లతో తరలి వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రతి ట్రాక్టర్ కు అరటి పిలకలు, మామిడి తోరణాలు కట్టి, ప్రతి రైతు మెడలో ఆకుపచ్చ కండువా వేసుకుని ఎంతో సంతోషంగా కనిపించారు. రామగిరి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ఈ ప్రదర్శన సాగింది. ఎమ్మెల్యే సునీత ట్రాక్టర్ ఎక్కి డ్రైవింగ్ చేసి .. ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. చిరుజల్లులు వస్తున్నా కూడా ఈ ప్రదర్శన ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 52వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందిందన్నారు. ప్రతి రైతుకు 7వేల చొప్పున 36కోట్ల రూపాయలు అందిందందన్నారు. గతంలో జగన్ రెడ్డి 15వేలు ఇస్తామని చెప్పి.. కేవలం కొంత మందికే ఇచ్చారన్నారు. రైతుల విషయంలో కూడా పార్టీలు చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీలకతీతంగా ఈ పథకాన్ని అమలు చేశారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ 13వేల రూపాయలు సాయం చేశారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ 13వేల రూపాయలు సాయం చేశారన్నారు. తమ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. తమ పథకాలు అందలేదన్న వారు కేవలం 10మంది లోపే ఉన్నారన్నారు. అది కూడా ఉద్యోగాలు, వాహనాలు వంటి కారణాలు ఉన్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ ఇప్పటికే అమలవుతున్నాయన్నారు. స్వాతంత్రదినోత్సవం సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అనే కానుకను అందజేస్తున్నారన్నారు. మహిళలందరికీ ఇది సంతోషాన్నిచ్చే వార్త అన్నారు. అయితే అంతా ఒకే రోజు ఒకే బస్సులో వెళ్లి.. ఇబ్బంది పడవద్దని.. ఇది ప్రతి రోజు అమల్లో ఉంటుందని ఇబ్బంది పడవద్దని.. ఇది ప్రతి రోజు అమల్లో ఉంటుందని రాష్ట్రంలో రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల వారు సంతోషంగా కనిపిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు..

**పులివెందుల పులి.. పిల్లి అయ్యింది**

పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలతో అక్కడ పులి అని చెప్పుకుని జగన్ రెడ్డి పిల్లిలా మారారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో పులివెందుల ప్రజలు చూశారన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమకు ఇప్పుడే స్వాతంత్రం వచ్చిందని చెబుతున్నారంటే.. అక్కడ మొన్నటి వరకు ఎంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. జగన్ రెడ్డి తాత కాలం నుంచి ఇక్కడ నియంతృత్వ పోకడలతోనే ఎన్నికలు జరిగాయన్నారు. ఇప్పుడు అసలైన ఎన్నికలు జరిగాయని.. అందుకే వైసీపీ దారుణంగా ఓడిపోయిందన్నారు. ఇక త్వరలో జగన్ రెడ్డి జైలుదారి పట్టడానికి కూడా సిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు...






# ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు

**నెహ్రూనగర్ లో రూ.1.36 కోట్లతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్**

**గోడలు కట్టి పేర్లు పెట్టుకుంటే సరిపోతుందా అని వైకాపా ప్రభుత్వాన్ని నిలదీసిన మంత్రి దుర్గేష్**

**-అన్ని రకాల అనుమతులతో త్వరలోనే నిడదవోలులో 100 పడకల ఆస్పత్రి, క్రీడామైదానం, చిన్న కాశిరేవు బ్రిడ్జి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్**

నిడదవోలు, ఎల్లో సింగం

ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజారోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని నెహ్రూనగర్-1 లో రూ. 1.36 కోట్ల వ్యయంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పేరుతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం ఫార్మసీ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని అంతా తిరిగి చూశారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రూ.1 కోటి 1 లక్ష నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ నిధులు, రూ.35 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో మొత్తంగా కేంద్ర, రాష్ట్ర నిధులతో పాటు మున్సిపల్ సాధారణ నిధులు వెచ్చించి ఆసుపత్రిల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు రేపటి నుండి వైద్య సేవలుఅందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రహారీగోడ విషయంలో సమయోచితమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే రూ.13 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వైద్యావసరం ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించుకోవడం తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తుండటం సంతోషకరంగా ఉందన్నారు. కొన్ని రకాల ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిచడం ద్వారా నయం చేయవచ్చన్నారు. అదే చేయిదాటిన తర్వాత వ్యాధులు గుర్తించినా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వైద్య నిపుణులు, అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్, నాణ్యమైన మందులు ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు.గత ప్రభుత్వం అర్బన్ హెల్త్ సెంటర్ ను పూర్తి చేయలేకపోవడం వల్ల చాలా మంది పేద ప్రజలు వైద్యం అందుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాలను నిరంతర ప్రక్రియగా గత ప్రభుత్వం ఎందుకు భావించలేదని ప్రశ్నించారు. ఈ నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించుకోవాల్సిన కర్తవ్యాన్ని ఎందుకు నిర్వర్తించలేక పోయారని గత వైకాపా ప్రభుత్వాన్ని నిలదీశారు. పూర్తికాని బిల్డింగ్ లకు పేర్లు పెట్టుకుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చినప్పుడే కర్తవ్యం నెరవేరినట్లని తెలిపారు. గోడలు కట్టి పేర్లు పెట్టుకుంటే సరిపోతుందా అని ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి నిర్మాణాలు పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రత్యేక శ్రద్ధ వహించి సంపూర్ణ ఆస్పత్రిగా దీన్ని తీర్చిదిద్దామన్నారు. గత ప్రభుత్వం బిల్డింగులు కట్టామని ఎంత గొప్పగా చెప్పుకున్నా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది మాత్రం కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఇలాంటి సెంటర్లు ప్రతి చోటా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వైద్యం కొరకు వచ్చే పేద ప్రజలకు వైద్య పరీక్షలు మందులు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు.అన్ని రకాల అనుమతులతో త్వరలోనే నిడదవోలులో క్రీడా మైదానం, 100 పడకల ఆస్పత్రి, చిన్నకాశిరేవు బ్రిడ్జి:మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులో క్రీడా మైదానం, 100 పడకల ఆస్పత్రి, చిన్నకాశిరేవు బ్రిడ్జులను పూర్తి స్థాయి అనుమతులతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు మంత్రి దుర్గేష్. కేంద్ర ప్రభుత్వం తొలి నుంచి రాష్ట్రానికి సాయం అందిస్తుందని తెలిపారు.ఇప్పటికే నిడదవోలులోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా రూపాంతరం చెందేందుకు తాము పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం ఆస్పత్రి మంజూరు చేయించామని చెప్పి కొబ్బరికాయ కొట్టి చేతులు దులుపుకుందన్నారు. అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది, వారి వేతనాలు, పరికరాలు, అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది, వారి వేతనాలు, పరికరాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటు, ఆర్థిక అనుమతుల అంశాన్ని పట్టించుకోకపోవడం వల్ల తూతూ మంత్రంగా వదిలేయడం వల్ల ఆ అంశం నీరుగారితే తాము మళ్లీ పట్టాలెక్కించామని గుర్తుచేశారు. ఈ క్రమంలో తాను సీఎం చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి, హెల్త్ సెక్రటరీలను కలిసి క్యాన్సల్ అయ్యే ప్రతిపాదనకు పునరుజ్జీవం పోసినట్లు తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లకు, నాటి నాయకులకు లబ్ధి కలిగేలా వ్యవహరించారే తప్ప ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేద్దామన్న ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని ఆగ్రహించారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు




రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం%ౌ% వారి కుటుంబం అభివృద్ధి చెందుతాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో బీసీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ పొందిన సుమారు 200 మంది మహిళల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నగరంలోని మహిళల కోసం వివిధ ప్రాంతాల్లో ఐదు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నారాయణపురం, తుమ్మలోవ, దబ్బా వారి సత్రం, మున్సిపల్ కాలనీ ప్రాంతాల్లో సుమారు 628 మంది మహిళలు కుట్టు మిషన్లో శిక్షణ పొందు తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త సెంటర్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అర్హత కలిగిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని గత ఏడాది దీపావళిని నుంచి అందించడం జరుగుతొందని గుర్తు చేశారు. అయితే గ్యాస్ సబ్సిడీ జమ విషయంలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను అధిగ మించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సబ్సిడీ సొమ్ము ఇవ్వడం కంటే గ్యాస్ సిలిండర్ అందించేందుకు యోచన చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు%ౌ% సహకారాన్ని మహిళలు అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా వై శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. 13 వ డివిజన్ ఇంచార్జ్ కప్పల వెలుగు కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జల వనరుల సమర్థ నిర్వహణలో భాగస్వాములుకావాలి

**- భూగర్భ జలాల పెంపులోనూ సమష్టి కృషి అవసరం**

**- పంట కుంటలపైనా అవగాహన పెంచి, ప్రోత్సహించండి**

**- అగ్రీ టెక్ విధానాలతో లాభసాటిగా పంటల సాగు**

**- సాగునీటి సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లతో కలెక్టర్ లక్ష్మీశ**




ఎన్టీఆర్ జిల్లా, ఎల్లో సింగం

జల వనరుల సమర్థ నిర్వహణలో సాగునీటి వినియోగదారుల సంఘాల సహకారం కీలకమని.. భూగర్భ జలాల పెంపులోనూ సమష్టి భాగస్వామ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. సాగునీటి సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులతో అన్నారు.గురువారం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్గా అన్ని జిల్లాల కలెక్టర్లు, సాగునీటి వినియోగదారుల సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ.. సాగునీటి సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి హాజరయ్యారు. నీటి భద్రత, జల వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, నీటి నిర్వహణ సామర్థ్యం, పంటల నిర్వహణ తదితరాలపై గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కరవు పరిస్థితులు అనేవి ఎదురుకాకుండా వాన నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సాగునీటి సంఘాల సహకారంతో జిల్లాలో నీటి వనరుల సమర్థ నిర్వహణలో మంచి ఫలితాలు సాధిద్దామని.. భూగర్భ జలాల పెంపులోనూ జిల్లాను ముందు వరుసలో నిలుపుదామని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బందిలేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెంచేందుకు ఉపయోగపడతాయన్నారు. తక్కువ నీటి వినియోగంతో, అగ్రీ టెక్ విధానాల సహాయంతో సాగును లాభసాటిగా చేసుకోవాలన్నారు. ఇష్టమొచ్చినట్లు రసాయన ఎరువులు వినియోగిస్తే నేలసారంతో పాటు మన ఆరోగ్యానికీ హాని జరుగుతుందని, అందువల్ల ప్రకృతి సాగు విధానాలను అనుసరించాలన్నారు, డ్రోన్ల సహాయంతో నానో యూరియా వంటి వాటి స్ప్రేయింగ్ వల్ల బహుళ ప్రయోజనాలుంటాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అవసరం మేరకు పూర్తిస్థాయిలో లస్కర్ల నియామకాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణానది యాజమాన్య బోర్డ్ ను అమరావతిలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, బోర్డును త్వరితగతిన ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. సాగునీటి సంఘాల అధ్యక్షులను గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాలకు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులను మండల పరిషత్ సమావేశాలకు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించేలా చర్యలు తీసుకోవాలని విజప్తి చేశారు.సమావేశంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, మున్నేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ, వైస్ ఛైర్మన్ సీహెచ్ మౌళీశ్వరరావు, వివిధ సాగునీటి సంఘాల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## కుప్పం ప్రజాసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభయ భవిత



కుప్పం ఆగస్టు 14 /(ఎల్లో సింగం

అభయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ టీవీ రమణ కుప్పం మండలం ఇంజనీరింగ్ కాలేజ్ మరియు కుప్పం డిగ్రీ కళాశాల నందు అభయ భవిత అవగాహన కార్యక్రమం ద్వారా ఆడపిల్లల పట్ల సమాజంలో జరుగుతున్న దాడులు అవమానాలు అత్యాచారల పట్ల వివిధ ఉదాహరణలతో కార్యక్రమం ప్రారంభించి జీవితం మనదే జీవము మనదే అని చెబుతూ అప్రమత్తం భద్రత సామగ్రి సహాయం కోరడం అనుచిత స్పర్శ ఎలాంటి విషయంలో ఎలా ప్రతిఘటించడం సహాయక నెంబర్లకు ఫోన్ చేయడం వంటి విషయాలను విద్యార్థినులకు క్షుణ్ణంగా చెప్పడం సునాయాసంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసియన్ విద్యా సంస్థల అధినేత బిసి నాగరాజ్ కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబు మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి సుధారాణి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## నీటి సంఘాల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

బొబ్బిలి ఆర్డీవో కార్యాల యంలో గురువారం ఇరి గేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులతో అమరావతి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సందర్భంగా వాటర్ రెగ్యులైజేషన్ ప్రక్రియను సమర్థవంతం గా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించా రు. ఆయకట్టుదారుల సంఘాల ప్రతినిధులం తా భాగస్వాములు కావాలని, బాధ్యతాయు తంగా వనరులను విని యోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్డీవో జేవీఎస్ఎస్ రామ్మోహన్ రావు, తహసీల్దార్ ఎం. శ్రీను, ఎంపీడీవో పి. రవికుమా ర్, ఇరిగేషన్ ఏఈ సుధీ ర్,నీటి సంఘాల ప్రతిని ధులు నాగిరెడ్డి రామారా వు, వాసిరెడ్డి సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు...

## ఇబ్బందుల్లేకుండా చర్యలు : ఎపిఒ



సీతంపేట ఆగస్ట్ 14(ఎల్లో సింగం)

విద్యార్థులుపాఠశాలలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ఎపిఒ జి. చిన్నబాబు అన్నారు.గురువారం ఆయన స్థానిక బాలుర గురుకుల పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రోజూ వర్షాలు పడుతున్న కారణంగావిద్యార్థుల భద్రత పట్ల చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిగా పాడైన తరగతిగదుల్లో బోధించరాదని, అందుకుగాను ప్రత్యామ్నాయఏర్పాట్లుచూసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అదే విధంగా పాఠశాలలోఏవైనా చిన్న చిన్న మరమ్మతులుంటే వెంటనేచేయాలనిసూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

- కూటమి ప్రభుత్వంలో రైతే రాజు
- వ్యవసాయ రంగానికి ఆర్థిక చేయూత ఇవ్వడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి
- అన్నివేళలా..అన్ని విధాలా అన్నదాతకు అండగా ఉంటాం
- రైతు ప్రయోజనాలకు కట్టుబడి సంక్షేమ పథకాల అమలు
- అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా తొలి విడతలో 7 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశాం
- రాష్ట్రంలో 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరింది
- గత ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించింది
- గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతూ.. సుపరిపాలన అందిస్తున్నాం
- టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి నుంచి కోటబొమ్మాళి వరకు ట్రాక్టర్లతో రైతన్నల కృతజ్ఞత ర్యాలీకి విశేషస్పందన
- తరలి వచ్చిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు

సంతబొమ్మాళి, ఆగస్ట్ 14: ఎల్లో సింగం ప్రతినిధి

సంతబొమ్మాళి మండలం, పాలేశ్వర స్వామి గుడి నుంచి కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకూ రైతులు కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికల హామీలో భాగంగా అన్నదాత - సుఖీభవ పథకానికి సంబంధించి తొలి విడత నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. రాష్ట్రంలో 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర రైతులకు లబ్ధి చేకూరింది. ఇందుకు కృతజ్ఞతగా నిర్వహించిన ర్యాలీకి రైతులు తరలి వచ్చి తమ ఆనందం వ్యక్తం చేశారు. నిర్ధిష్ఠ ప్రణాళికతో రూపొందించిన అన్నదాత సుఖీభవ పథకం తమకు ఎంతో ఆదరవుగా నిలిచిందని పేర్కొంటూ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్ల మేర సాగిన ఈ కృతజ్ఞతా ర్యాలీ అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యాలను తెలియజేస్తూ, ఇందుకు తీసుకుంటున్న చర్యలను అంకెలతో సహా అందరికీ అర్థం అయ్యే విధంగా వివరించారు. అలానే గత ప్రభుత్వ నిర్లక్ష వైఖరిని తూర్పారబట్టారు. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలన్నింటినీ 90 శాతం అమలు చేశామని అన్నారు. అన్నదాతలకు అండగా నిలిచి వారికి పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం ఏటా రైతులకు 20 వేల రూపాయలు అందజేయనుందని వెల్లడించారు. తొలివిడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేల రూపాయలు చొప్పున ప్రతి రైతు ఖాతాలో జమ చేశామన్నారు. రైతుల సంక్షేమమే ప్రథమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పునరుద్ఘాటించారు. తల్లికి వందనం పథకం అమలులో భాగంగా ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున ఇచ్చామని తెలిపారు. ఇందుకు భిన్నంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకం అన్నది బడికి వెళ్లే పిల్లలుంటే, అందరికీ ఈ పథకం ఇస్తామని చెప్పి, ఎన్నికల్లో గెలిచాక మాట మార్చి...ఇంటికి ఒక్కరికే పరిమితం చేసి, చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపామని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఏటా రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నామని అన్నారు. ఈ నెల ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకం కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం కానుందన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని, క్యాంటీన్ లు ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని, క్యాంటీన్ లు పునఃప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

**కన్నుల పండుగగా కృతజ్ఞతా ర్యాలీ**

"గత ప్రభుత్వ ఆరాచక పాలనతో గాడి తప్పిన వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికీ, వారి వికాసానికీ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. విత్తనాల నుంచి విక్రయం వరకు రైతుల వెంట ఉండి అండగా నిలుస్తుంది. పంట ఇంటికి చేరాక ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతులకు సంబంధిత నగదు వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఇందులో ఎటువంటి అనుమానాలకూ తావు లేదు" అని అన్నారు. మొత్తం .....ట్రాక్టర్లతో 8 కిలోమీటర్ల మేరకు సాగిన ఈ కృతజ్ఞతా ర్యాలీ ఆసాంతం కన్నుల విందుగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.



**గత ప్రభుత్వం రైతులను విస్మరించింది**

గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ఐదేళ్ల పాటు పూర్తిగా విస్మరించిందని తీవ్ర స్థాయిలో మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పనికూడా చేయలేదని అన్నారు. సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయలేదని ధ్వజమెత్తారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం వైకాపా హయాంలో ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదని అన్నారు. గత ప్రభుత్వం తప్పులు దిద్దుతూ, వ్యవస్థలను గాడీ పెడుతూ, ఆర్థిక రంగానికి ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుని, తద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. అలానే గతం కన్నా భిన్నంగా పాలన అందించడంతో గ్రామాలలో రైతులు బ్రహ్మరథం పడుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే విధంగా రైతులకు మేలు చేసే విషయమై గత ప్రభుత్వం తప్పులు దిద్దుతూ, వ్యవస్థలను గాడీ పెడుతూ, ఆర్థిక రంగానికి ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుని, తద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. అలానే గతం కన్నా భిన్నంగా పాలన అందించడంతో గ్రామాలలో రైతులు బ్రహ్మరథం పడుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే విధంగా రైతులకు మేలు చేసే విషయమై కూటమి ప్రభుత్వం మరింత అంకిత భావంతో పనిచేస్తుందని రైతులకు మేలు చేసే విషయమై కూటమి ప్రభుత్వం మరింత అంకిత భావంతో పనిచేస్తుందని అన్నారు.

**వైకాపా పార్టీ జెండా మరికొద్ది రోజుల్లో పీకే పరిస్థితి ఉంది**

మొట్టమొదటి సారిగా పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని, కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రజలు ఘనంగా మద్దతు తెలిపారని..ఇది ప్రజా విజయమని, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదని మంత్రి అచ్చెన్న అన్నారు. 2024 ఎన్నికల ఫలితాల్లో 11 స్థానాలకే వైసీపీని ప్రజలు పరిమితం చేసిన నేటికీ జగన్ రెడ్డిలో మార్పు రాలేదన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రెస్ గా వైసీపీ పేరు పొందిందని, మరి కొద్ది రోజుల్లో వైకాపా పార్టీ జెండా పీకే పరిస్థితి ఉందని జోస్యం చెప్పారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన, భద్రత ఏర్పాట్లు చేయటంతో, వైసీపీ దొంగ ఓటర్లు, బెదిరింపులు, జిమ్మిక్కులు పనిచేయలేదన్నారు. జగన్ కుటుంబంపై మెజారిటీ ఓటర్లు ఎంత కసిగా, వ్యతిరేకంగా వున్నారో ఈ %గ్లాుజ% ఉప ఎన్నికల ఫలితాన్ని బట్టి స్పష్టమవుతోందన్నారు. గత 30 ఏళ్లుగా పులివెందులలో ఏకగ్రీవంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించారని, ప్రత్యర్థులు ఎవ్వరూ నామినేషన్ వేయకుండా చేశారని... అంత భయానక వాతావరణాన్ని జగన్ సృష్టించాడని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రమేయంతో తెదేపా నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కొండంత ధైర్యం వచ్చిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో చట్టం తన పని తాను చేసుకుంటుందని అన్నారు. ఆడుదాం ఆంధ్రాలో 400 కోట్ల అవినీతి జరిగిందని, అన్నీ కూడా విచారణలో తెలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి పరిస్థితులు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ గారు,తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున పాల్గొన్నారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

## జగన్ రెడ్డికి పులివెందులప్రజలు తగిన బుద్ధి చెప్పారు.. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

రంపచోడవరం ఎల్లో సింగం (ప్రతినిధి పండు)

: పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఫలితాల్లో ఘోర ఓటమి తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ రెడ్డికి పులివెందుల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ తెలియజేశారు. 30 సంవత్సరాలుగా ప్రజలను భయభ్రాంతులను చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎన్నికలు జరగకుండా చేసిన వారికి ప్రజలు స్వేచ్ఛ వాతావరణంలో ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని శిరీష అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత ఒకసారి ఎన్నికల్లో పోటీ చేస్తే అప్పుడు జడ్పిటిసి సభ్యుడిగా డాక్టర్ తులసిరెడ్డి గెలిచారని అనంతరం ఎన్నికలు జరగకుండా చేయడం జరిగిందని మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలు స్వేచ్ఛగా మహిళలు, ప్రజలు ఎన్నికలలో ఓట్లు వేసి జగన్మోహన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎన్నికలు జరగకుండా చేసిన వారికి ప్రజలు స్వేచ్ఛ వాతావరణంలో ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని శిరీష అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత ఒకసారి ఎన్నికల్లో పోటీ చేస్తే అప్పుడు జడ్పిటిసి సభ్యుడిగా డాక్టర్ తులసిరెడ్డి గెలిచారని అనంతరం ఎన్నికలు జరగకుండా చేయడం జరిగిందని మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలు స్వేచ్ఛగా మహిళలు, ప్రజలు ఎన్నికలలో ఓట్లు వేసి జగన్మోహన్ రెడ్డి సొంత అడ్డా లో ఘోరంగా ఓడించారని ఇప్పటికైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని మీ తండ్రిగారి రాజకీయ చతురతలను నేర్చుకోమని శిరీష ఏద్దేవా చేసారు. పులివెందులలో 685 ఓట్లు వైయస్సార్ జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని మీ తండ్రిగారి రాజకీయ చతురతలను నేర్చుకోమని శిరీష ఏద్దేవా చేసారు. పులివెందులలో 685 ఓట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పడడం టిడిపికి 6000ఓట్లు పైబడి మెజార్టీతో గెలుపొందారని చంద్రబాబు తన సీనియార్టీ, వెజినరీ, పాలనతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు.పోట ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ వున్నారు.



# 2029 సార్ పత్రిక ఎన్నికల్లో పులివెందుల ఎమ్మెల్యే స్థానం

## టిడిపి కైవసం చేసుకుంటుంది ఎమ్మెల్యే కోళ్ల

-గతంలో పులివెందుల ఎన్నికలు ఏమి జరిగినా అప్రజాస్వామ్యంగా జరిగాయి,

-పులివెందులలో టిడిపి గెలుపుతో ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది,

-పులివెందుల ప్రజలు ఇకపై స్వేచ్ఛ వాయువు తీర్చుకోనున్నారు

-ప్రజలు తమ ఓటుతో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారు,

-పులివెందులలో మార్పు మొదలైంది

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి ఆగస్టు 14 :-

పులివెందుల జడ్పిటిసి స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం తొ పులివెందుల ప్రజల్లో మార్పు మొదలైందని స్వర్గవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు పులివెందుల జడ్పిటిసి స్థానానికి జరిగిన మభ్యంతర ఎన్నికల్లో పులివెందుల జడ్పిటిసి స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుతో పులివెందుల మార్పు మొదలైందని నిన్న మొన్నటి వరకు నామినేషన్ కూడా వేయడానికి భయపడే స్థాయి నుండి విజయం వైపు అడుగులు వేయటం ప్రారంబించామని నిన్న మొన్నటి వరకు నామినేషన్ కూడా వేయడానికి భయపడే స్థాయి నుండి విజయం వైపు అడుగులు వేయటం ప్రారంబించామని 2029 సాంగ్ పత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు తధ్యమని జడ్పిటిసి ఎన్నికల్లో విజయం ప్రజా విజయమని నిన్న మొన్నటివరకు ఎన్నిక ఏదైనా వత్తులు కొడవళ్ళ మధ్య జరిగేవని అలాంటిది నేడు ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని వారి తీర్పును బహిరంగంగా వెల్లడించారనిఇది జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటి తీర్పు అని అన్నారు.



### నీటి సంరక్షణలో జిల్లా టాప్ దేశంలోని అత్యుత్తమ 10 జిల్లాల్లో విజయనగరానికి చోటు

### అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు




విజయనగరం, ఆగస్టు 14 ఎల్లోసింగం ప్రతినిధి

నీటి సంరక్షణ కట్టడాల నిర్మాణంలో జిల్లాకు ప్రశంసలు దక్కాయి. దేశంలోని అత్యుత్తమ పది జిల్లాల్లో విజయనగరం జిల్లాకు స్థానం దక్కింది. ఈ కట్టడాల కారణంగా జిల్లాలో భూగర్భ జల మట్టం పెరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అభినందించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో గురువారం సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి సంరక్షణలో దేశంలోని మొదటి పది జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆరు జిల్లాలు ఉండటం అభినందనీయమని సిఎం అన్నారు. ఈ ఆరు జిల్లాల జాబితాలో ఉన్న విజయనగరం జిల్లాను కూడా ఆయన అభినందించారు. ఈ కట్టడాల నిర్మాణం వల్ల జిల్లాలో భూగర్భ జల మట్టం పెరిగి, జులై నాటికి 4.15 మీటర్లకు చేరిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, సమగ్ర నీటి యాజమాన్య పద్దతులను వివరించారు. సాగునీటి సంఘాలు, ప్రాజెక్టు నీటి సంఘాల భాగస్వామ్యంతో భూగర్భ, ఉపరితల నీటినిల్వలను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. సమగ్ర నీటి నిర్వహణకు పటిష్ట ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. ప్రతీ 15 రోజులకోసారి దీనిపై సమీక్ష నిర్వహిస్తామని, మెరుగుదల ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జెసి ఎస్.సేతు మాధవన్, ఇతర అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయనగరం కోట లో 100 అడుగుల జాతీయ జెండా

విజయనగరం ఎల్లో సింగం న్యూస్

విజయనగరం మహరాజుగా రాజాసాహెబ్ డా.పి.వి.జి.రాజు గారు పట్టాభిషేకం ఇదే రోజున చేసినసందర్భాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయనగరం కోట లో 100 అడుగుల జాతీయ జెండాను ఈరోజు శాసనసభ్యురాలు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయనగరం కోట లో 100 అడుగుల జాతీయ జెండాను ఈరోజు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆవిష్కరించారు.



## తోటపల్లి ప్రాజెక్టు పై సమగ్ర నివేదికను సిద్ధం చేయండి



- తోటపల్లి 1200 క్యూసెక్ లుకు రూపకల్పన -
- ఏనాడు 900 క్యూసెక్‌లు దాటని వాస్తవ సామర్థ్యం
- వైసిపి పాలనలో మెయింటెనెన్స్ శూన్యం - ప్రాజెక్ట్ సామర్థ్యం పై తీవ్ర ప్రభావం.
- పూర్తి సామర్థ్యంతో ప్రాజెక్ట్ నడిపిస్తేనే - చివరి ఆయకట్టుకు సాగు నీరు .
- రైతంగం బాగుపడాలంటే - సహకార రంగం బాగుండాలి.
- తెదేపా నేత కిమిడి నాగార్జున

విజయనగరం, 14 ఆగస్టు,ఎల్లోసింగం ప్రతినిధి

జిల్లా రైతాంగానికి తోటపల్లి ద్వారా చివరి ఆయకట్టు కు సాగు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున కోరారు.గురువారం కలెక్టరేట్ లో జరిగిన %ణ=జ% సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్రలో సాగునీటి కలలను నెరవేర్చాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్, గత వైసిపి ప్రభుత్వ ఘోర వైఫల్యం కారణంగా కాలువ పూడికతీత, గుర్రపు డెక్క నిర్వాహణ లోపం వలన ఈ రోజు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. తోటపల్లి ప్రాజెక్ట్ నీటి ప్రవాహం తెర్లాం వద్ద 52 వ కీ. మీ. చేరేసరికి 800 క్యూ.సెక్ నీరు రావలసి ఉండగా, ప్రస్తుతం కేవలం 300 క్యూ.సెక్ లకే పరిమితమవుతోందని తెలిపారు. దీని ఫలితంగా చీపురుపల్లి, నెల్లిమర్ల, రాజాం ప్రాంతాల ప్రజలు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ పరిస్థితిని మార్చాలంటే తక్షణమే సమగ్ర పునరుద్ధరణ పనులు చేపట్టడం తప్పనిసరి అని వాపోయారు. ప్రాజెక్ట్ క్లిష్టతను దృష్టిలో పెట్టుకుని, ఈ పనులు చేయడానికి అత్యుత్తమ కాంట్రాక్టర్లను ఎంపిక చేస్తేనే ప్రాజెక్ట్ అసలు లక్ష్యాన్ని చేరుకోగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మంత్రి అనిత, జిల్లా మంత్రి శ్రీనివాస్ లు సానుకూలంగా స్పందించి, ప్రాజెక్ట్‌పై సమగ్ర సమీక్ష, విశ్లేషణ కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. నివేదికను ఏడు రోజుల్లో సమర్పించాలని సూచించారు.%ణజజదీ% అనేది "సౌమ్య వాదమే సహకారం" నినాదంతో, ప్రజలు ప్రైవేట్ బ్యాంకులకు కాకుండా మన %ణజజదీ%లోనే డిపాజిట్లు చేయాలని, సురక్షిత డిపాజిట్‌లు అందిస్తున్నామని తెలియజేసారు. %జూఎ+% గ్రూపులకు తక్కువ వడ్డీ కే రుణాలు ఇస్తున్నామని, %జూఎ+% వ్యాపారాలను %ణజజదీ%కి సిఫార్సు చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను కోరారు.

## హరిజన గిరిజనులు అంటే చిన్న చూపా

- చూసి చూడనట్లు వెళ్ళిపోతారా
- పోలీసులను అడ్డుపెట్టి బెదిరిస్తారా
- ఇటువంటి బెదిరింపులు ఎన్నో చూసాం భయపడేది లేదు




విజయనగరం, 14గోదావరి ప్రతినిధి

ఈరోజు ఉదయం 10 గంటలకి శృంగవరపుకోట మండలం ముషిడిపల్లి పంచాయతి లో గల శ్రీ సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించుచున్న క్యాన్సర్ హాస్పిటల్ కి భూమిపూజ కార్యక్రమం కి విచ్చేసిన విశాఖ ఎంపీ శ్రీ భరత్ గారిని , ఎమ్మెల్యే శ్రీ కోళ్ళ లలిత కుమారి గారిని కలిసి తమ గోడు వినుపించుకోవటానికి ప్రయత్నించిన జిందాల్ నిర్వాసిత గిరిజన హరిజన రైతులను బారీ పోలీస్ బందోబస్తు తో అడ్డగించిన శృంగవరపుకోట సీఐ నారాయణమూర్తి , %జూ×% మరియు 30 మంది సిబ్బంది .అయితే ఎంపీ గారు మాత్రం చూసి చూడనట్టు వెళ్ళిపోవటం చాల బాధాకరం అని తమ ఏరియా కి వచ్చి కనీసం మానవతా దృక్పధం చూపుకుండా తమతో కనీసం మాట్లాడకుండా వెళ్ళిపోవటం చాల విచారకరం అని తాము ఓట్లు గెలిపించిన ఎంపీ , ఎమ్మెల్యే లు మమల్ని పట్టించుకోకపోవటం ప్రజాస్వామ్యం కాదని రైతులు నల్ల జెండాలు పట్టుకొని నిరసన తెలియజేసారు అలాగే జిందాల్ యాజమాన్యం దగ్గర ఏం తీసుకుని కొమ్ముకాస్తున్నరో తెలియడం లేదు అన్నారు. ఆ కొమ్ముకాస్తున్న ప్రజా ప్రతినిధులకు ,అధికారులకి ,పోలీస్ వారికీ ఎట్టి పరిస్థితులలో భయపడమని , న్యాయం తమ వైపు ఉంది కాబ్బట్టే ఇలా పోలీసులని పెట్టి మా పై దౌర్జన్యం చేయిస్తున్నారు అని ఆక్రోశం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో లో ఏం జరుగుతుందో ప్రజలు అందరూ చూస్తున్నారు అని ,ప్రజలంతా తమ వెంట ఉన్నారని త్వరలోనే ప్రజలంతా తమ వెంట నడుస్తారని, తమ సమస్యలు తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు.అలాగే మాకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఉంటుంది అని మా ప్రాణాలు పోయిన పోరాటం ఆపబోమని అని జిందాల్ నిర్వాసిత రైతులు తెలియజేసారు.

# వైనాట్ పులివెందుల అన్నాం.. గెలిచి చూపించాం

- పులివెందుల ఎన్నికల్లో గెలుపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులతో కలసి సంబరాలు
- 40ఏళ్ల తర్వాత ఆ ప్రాంతంలో ప్రజాస్వామ్యం కనిపించిందన్న దగ్గుపాటి



వైనాట్ పులివెందుల అని ముందే చెప్పామని.. అది ఈ ఎన్నికల్లో గెలిచి చూపించామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి గెలుపుపై నగరంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జడ్పీ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ సంబరాలు జరిగాయి. బాణసంచా కాలుస్తూ డబ్బులు వాయిస్తూ టిడిపి శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయన్నారు. ఇక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తే ఫలితాలు ఇక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో ఈరోజు చూశారన్నారు. 40ఏళ్లుగా జగన్ రెడ్డి కుటుంబం అరాచకాలు చేస్తూ.. ఇక్కడ ఏకపక్షంగా విజయాల సాధిస్తోందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లెం వేశారన్నారు. శాంతిభద్ర విషయంలో ఆయన ఎక్కడ రాజీపడరన్నారు. పులివెందుల ప్రాంతానికి ఒక్కరోజు ముందే స్వతంత్రం వచ్చినట్టు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గెలుపు వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఉన్నారన్నారు. కేవలం ఒక పులివెందుల, ఒంటిమిట్ట మాత్రమే కాకుండా కడప జిల్లాలో ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మణసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, నాయి బ్రాహ్మణ డైరెక్టర్ కడియాల కొండన్న, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిడిపి నాయకులు కృష్ణం రఘు, నాయుడమ్మ, ఓంకార్ రెడ్డి, ముస్తాక్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (14) ఎల్లో సింగం

అశ్వరావుపేట.మనిషి ప్రాణాలను కాపాడే గొప్ప సేవ రక్తదానం అనే భావంతో అశ్వారావుపేట ఎమ్మెల్యే.జారె ఆదినారాయణ. ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు ఈ శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు రక్తం దానం చేసి రక్తదానం మహాదానం అని నిరూపించారుఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రి రక్తనిధిలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో పేదలు ప్రమాదంలో గాయపడిన వారు ప్రసవ సమయంలో అవసరం ఉన్న తల్లులకు ఉచితంగా అందించనున్నట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు ప్రతి ఆరోగ్యవంతుడూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేస్తే ఎవరూ రక్తం కోసం ఇబ్బందులు పడరని చెప్పారు అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు ఈ క్రమంలోనే ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్ రే యూనిట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయండి

- పలు కార్పొరేషన్ల నూతన ఛైర్మన్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- ఎమ్మెల్యే దగ్గుపాటితో నలుగురు ఛైర్మన్ల మర్యాదపూర్వక భేటి
- అభినందలు తెలిపిన ఎమ్మెల్యే.. కృతజ్ఞతలు తెలిపిన ఛైర్మన్లు



ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని పలు కార్పొరేషన్ల నూతన ఛైర్మన్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ప్రభుత్వం మూడు రోజుల క్రితం పలు కార్పొరేషన్లకు నూతన ఛైర్మన్లను ప్రకటించగా.. ఇందులో అనంతపురం జిల్లాకు చెందిన నలుగురికి ఛైర్మన్లుగా అవకాశం వచ్చింది. ఛైర్మన్ లుగా ఎంపికైన మాంసాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత, లింగ బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ తుల్జాపూర్ స్వప్న, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ గడిపూటి నారాయణస్వామి, ఆరె కటిక ఫెడరేషన్ ఛైర్మెన్ హరికృష్ణలు ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఛైర్మన్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వారంతా ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. తమకు పదవులు వచ్చేలా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతర ఛైర్మన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం చేశారు. ఎంతో మంది పోటీ ఉన్నా ప్రభుత్వం మీపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చిందని.. మీరు కూడా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. మీకు కేటాయించిన కులాలకు, విభాగాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# వక్కలగడ్డ 59 60 బూత్ నందు " సుపరిపాలనలు తొలి అడుగు "







వక్కలగడ్డ : ఆగస్టు: 14:ఎల్లో సింగం న్యూస్.

చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " సుపరిపాలనలు తొలి అడుగు " కార్యక్రమం వక్కలగడ్డ 59 60 బూత్ నందు నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రతినిధులు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు గురించి , సంక్షేమ కార్యక్రమాల గురించి సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు గురించి , సంక్షేమ కార్యక్రమాల గురించి " స్త్రీ శక్తి" పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ మహిళలు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, కృష్ణాజిల్లా %దీజ% సంక్షేమ ప్రధాన కార్యదర్శి పరిసే మౌళి , %ూూజూ% బ్యాంక్ ఛైర్మన్ మల్లు పెద్ది దుర్గా మహేష్, బూత్ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ మహిళలు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, కృష్ణాజిల్లా %దీజ% సంక్షేమ ప్రధాన కార్యదర్శి పరిసే మౌళి , %ూూజూ% బ్యాంక్ ఛైర్మన్ మల్లు పెద్ది దుర్గా మహేష్, బూత్ ఇంచార్జ్ పరిసే రాఘవేందర్, పోతుపర్తి శ్రీధర్, మట్ట వంశి, బాసి రాజు, కొల్లూరి రమేష్, దాసి బెనర్జీ, మట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ముదినేపల్లి మండలంలో జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణి




ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::: జాతీయ జెండాలను ముదినేపల్లి మండలంలో బి.జే.పి.పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణి చేశారన్న కోటప్రోలు కృష్ణ కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ. కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం ముదినేపల్లి మండలం లో ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ సూచనలతో మండలాధ్యక్ష్యురాలు సత్యవోలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో బి.జే.పి.కుటుంబ సభ్యులందరూకలసికట్టుగా తమతమ పరిదిలలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండాలను హార్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరుతూ,జాతీయ జెండాలను పంచుతున్నారు.

ఈ రోజు జిల్లా బి.జే.పి.పార్టీ కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు,ముదినేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర నాగరాజు ముదినేపల్లి లోని 1వార్డ్ లోగల డాక్టర్ మనోజ్ గృహమందు మర్యాద పూర్వకంగా కలిసి దేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు హార్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం లో భాగంగా అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవికి,డాక్టర్ మనోజ్ లకు జాతీయ జెండాలను అందించారు ముదినేపల్లి మండలములో అన్ని గ్రామాలలోనూ బి.జే.పి.పార్టీ కుటుంబ సభ్యులు జాతీయ జెండాలను ఇంటింటికి వెళ్లి అందిస్తున్నారని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేశి భారతదేశ ఐక్యతని చాటిచెప్పాలని తెలియచేసున్నామన్నారు.

# పార్వతీపురం జిల్లా ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

**పార్వతీపురం మన్యం జిల్లా, ఆగస్టు 14,ఎల్లో సింగం న్యూస్:**

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అన్ని వసతులు, పూర్తిస్థాయి సౌకర్యాలు, ఆధునికరణమైన మిషనరీతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రోగులకు అందుబాటులోకి రానుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా ప్రాంతీయ హాస్పిటల్ ను ఎమ్మెల్యే విజయచంద్ర ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై రోగుల బంధువులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోగులను లిఫ్ట్ పై సక్రమంగా తీసుకెళ్లడం లేదని, మెట్ల పైనుంచి నడిచి వెళ్లాల్సి వస్తుందని కొంతమంది చెప్పడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఆస్పత్రి ఎలక్ట్రిషన్ ను పిలిపించి ఆయనను ప్రశ్నించారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు సమాధానం సక్రంగా చెప్పకపోవడంతో ఆయనపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ ఆసుపత్రిని నేను నాలుగైదు సార్లు పరిశీలించానని, రోగులను లిఫ్టో ఎక్కించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, లిఫ్ట్ రిపేర్ జరిగితే బాగు చేయాల్సిన బాధ్యత ఎలక్ట్రిషన్ కు ఉందని, ఇంత నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. రోగుల పట్ల నిర్లక్ష్య వహించిన ఈ ఎలక్ట్రిషన్ ను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను సూచించారు. రోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బంది గాని, మరే ఇతర సిబ్బంది గానీ నిర్లక్ష్యం ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు, నియోజవర్గానికి ముఖ్యంగా రెండు ప్రధాన అవసరాలు ఉన్నాయని, ఒకటి విద్య, రెండు వైద్యం, ఈ రెండింటి పైన కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పార్వతిపురం ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నుండి సర్జరీ వరకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనికి సంబంధించి ఇప్పటికే వైద్యుల పనితీరు, సిబ్బంది పనితీరుపై ప్రత్యేకమైన పరిశీలన జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు ఈ ఆసుపత్రి పరిశీలన చేయడం జరిగిందన్నారు. రోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బందిరోగులపట్ల వైద్యులు గాని, వైద్య సిబ్బంది గాని ఎటువంటి నిర్లక్ష్యం వహించిన శాఖా పరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఎలాంటి ఎమర్జెన్సీ



రోగులను కూడా పార్వతీపురం నుంచి విజయనగరం, విశాఖపట్నం ఆసుపత్రులకు రిఫరల్ చేయకుండా అన్ని రకాల వైద్య సదుపాయాలు, చికిత్సలు చేయడం కోసమే ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందన్నారు. నూతన భవనం అన్ని ఆధునీకరణ వసతులతో నిర్మించడం జరుగుతుందని, పాత భవనం చిన్న చిన్న వైద్య సదుపాయాల కోసం వాడటం జరుగుతుందని అన్నారు. త్వరలోనే మల్టీస్పెషల్టి హాస్పిటల్ అందుబాటులోకి రానునదన్నారు. ఎమ్మెల్యేతో పాటు మన్యం జిల్లా ప్రాంతీయ ఆసుపత్రి వైద్య అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు ఉన్నారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోళ్ల

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రసినిది ఆగస్టు 14:-**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు అన్న క్యాంటీన్ నిర్మిస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు కొత్తవలస మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ నిర్మాణం జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి ఎన్నికల ముందు శృంగవరపుకోట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కోళ్ల లలిత కుమారి తన సొంత నిధులతో సుమారు 220 రోజులకు పైగా అన్న క్యాంటీన్ నడిపి ప్రజల మన్ననులు పొందారని ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత నేడు కొత్తవలస మండల కేంద్రంలో శాశ్వత అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ చేయడంతో కొత్తవలస మండల కేంద్రానికి చుట్టుపక్కల సుమారు 24 గ్రామాలనుండి వచ్చే ప్రజలు దినసరి ఆటో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, దాసరి సంక్షేమ బోర్డు చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ,



కొత్తవలస %ూాజూ% చైర్మన్ కోళ్ల వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, విశాఖ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చా ఎర్రయ్య రామస్వామి, విశాఖ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, నక్కరాజు చిన్నరాము, మరియు జనసేన టిడిపి పార్టీలకు చెందిన వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టి. బి. ఓడిపోతుంది దేశం గెలుస్తుంది



**కలికిరి ఎల్లో సింగం**

క్షయ వ్యాధి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. గురువారం లోని కోర్ణమిట్ట పల్లి లో నిర్వహిస్తున్న 104సేవలలో భాగంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి ప్రజలకు టీబి వ్యాధి పై అవగాహన కల్పించారు.. జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుచు రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా, దగ్గినపుడు గళ్ళ పడటం, గళ్ళ లో రక్తం పడటం, రోజు సాయంత్రం జ్వరం రావడం, గస, ఆయాసం, నీరసం, ఆకలి లేక పోవుట, బరువు తగ్గడం, చాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి అయి ఉండవచ్చు అని అనుమాన పడి సమీపంలో ఉన్న ఆశాకార్యకర్త ను గాని ఆరోగ్య సిబ్బంది ని గాని సంప్రదించి వ్యాధి నిర్ధారణ కొరకు గళ్ళ పరీక్షలు, నిర్వహించి నిర్ధారణ ఐతే చికిత్స పూర్తిగా ఉచితము ఆరు నెలలు మందులు డాట్స్ ద్వారా అందించబడును మరియు టి. బి. ముక్తభరత్ ప్రధాన మంత్రి పోషణ అభియాన్ లో భాగంగా అనుబంధ పోషణ కొరకు టి. బి. రోగులకు నెలకు రూ 1000/-వారి ఖాతా లో జమ చేయ బడును.మరియు రెండు, ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. క్షయ వ్యాధి లేని సమాజం స్థాపిద్దాం అన్నారు. రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా, దగ్గినపుడు గళ్ళ పడటం, గళ్ళ లో రక్తం పడటం, రోజు సాయంత్రం జ్వరం రావడం, గస, ఆయాసం, నీరసం, ఆకలి లేక పోవుట, బరువు తగ్గడం, చాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి అయి ఉండవచ్చు అని అనుమాన పడి సమీపంలో ఉన్న ఆశాకార్యకర్త ను గాని ఆరోగ్య సిబ్బంది ని గాని సంప్రదించి వ్యాధి నిర్ధారణ కొరకు గళ్ళ పరీక్షలు, నిర్వహించి నిర్ధారణ ఐతే చికిత్స పూర్తిగా ఉచితము ఆరు నెలలు మందులు డాట్స్ ద్వారా అందించబడును మరియు టి. బి. ముక్తభరత్ ప్రధాన మంత్రి పోషణ అభియాన్ లో భాగంగా అనుబంధ పోషణ కొరకు టి. బి. రోగులకు నెలకు రూ 1000/-వారి ఖాతా లో జమ చేయ బడును.మరియు రెండు, ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. క్షయ వ్యాధి లేని సమాజం స్థాపిద్దాం అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమము లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, సి. హెచ్. ఓ. నాగవేణి ఏ. ఎన్. ఎమ్.రాజేశ్వరి 104వాహన సిబ్బంది,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు డీ. పి. టి మరియు టి. డీ టీకాల ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం

**కలికిరి ఎల్లో సింగం**

పిల్లల ఆరోగ్యం కోసం డీ. పి. టి మరియు టి. డీ వ్యాక్సిన్లు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకుందామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు.ది. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు గురువారం మండలం లోని కోర్ణమిట్టపల్లి గ్రామం లో నిర్వహిస్తున్న 104సేవలాలో భాగంగా ప్రత్యేక టీకాల క్యాంపు లపై ప్రజలకు అవగాహన కల్పించారు.టీకాలు వేయడానికి ఈనెల 18 నుండి 23 వరకు అన్ని ప్రభుత్వ మరియు ప్రయివేట్ పాఠశాల లలో 5సంవత్సరాలనుండి నుండి 7సంవత్సరాల లోపు పిల్లలకు డీ. పి. టి వ్యాక్సిన్ (ధనుర్వాతం,కొరింత



దగ్గు, క%శీ%టసర్పి వ్యాధులు)మరియు 10సంవత్సరాల పిల్లలకు మరియు 16సంవత్సరాల పిల్లలకు టి. డీ. వ్యాక్సిన్ (ధనుర్వాతం, కంటసర్పి )లను ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యంగా ధనువాతం, కొరింత దగ్గు,కంఠసర్పి ఈ మూడు వ్యాధులు బాక్టీరియల ద్వారా వస్తాయి మరియు ప్రమాదకరమైనవి. పిల్లల లో అనారోగ్యపరిస్థితులను, మరణాలను తగ్గించడానికి పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం తప్పనిసరిగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 95శాతం వ్యాక్సినేషన్ చేయాలని ఇది తప్పనిసరి అని పేర్కొనడం జరిగింది. సాదారణ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం లో పిల్లలు ఇళ్ల దగ్గర లభించడం వీలుకానందున మనం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేక పోవుచున్నాము. పై పేర్కొన్న వయసు లోని పిల్లలు పాఠశాలలలో అందుబాటులో ఉంటారు. వ్యాక్సిన్ ఇచ్చు తేదీ వివరాలు పిల్లల తల్లిదండ్రులకు లేక సంరక్షణ చేయు వారికి ముందే తెలుపడము జరుగుతుంది. కావున లైన్ డిపార్ట్మెంట్స్ మరియు పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తద్వారా మన మండలం లో దనుర్వాతం, కొరింత దగ్గు, కంఠసర్పి వ్యాధులు వల్ల పిల్లలలో సంభవించు అనారోగ్య పరిస్థితులు, మరణాల నియంత్రణ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, సి. హెచ్. ఓ. నాగవేణి, ఏ. ఎన్. ఎమ్. రాజేశ్వరి, ఆశాకార్యకర్తలు, 104సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైకలూరు లో అదిరిపోయిన రైతు కృతజ్ఞతా ర్యాలీ

ఏలూరు జిల్లా క్రైకలూరు ఎల్లో సింగం

క్రైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు “ అన్నదాత - సుఖీభవ “ ద్వారా రైతులకు సాయం చేసిన సందర్భంగా భారత దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి క్రైకలూరు నియోజకవర్గ రైతుల తరుపున కృతజ్ఞత గా ట్రాక్టర్ ర్యాలీ - వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - శాసనసభ్యులు - నియోజకవర్గ పెద్దాయన శ్రీ డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు,మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు గారు తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## పులివెందుల, ఒంటిమిట్ట లో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడం పై కూటమి నాయకుల సంబరాలు




ఉమ్మడి కర్నూలు జిల్లాడోన్ ఆగస్టు 14 ఎల్లో సింగం

జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో పులివెందుల, ఒంటిమిట్ట నందు కూటమి అభ్యర్థులు గెలుపొందంతో డోన్ పట్టణంలో %మీా=% ఆఫీస్ నందు పులివెందుల ఎన్నికల ఇంఛార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల, ఒంటిమిట్ట లో గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు , గెలుపొందిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపుతూ బాణా సంచాకాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి, అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధానకార్యదర్శి సిటి కేబుల్ కిరణ్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చక్కెర వ్యాధిగ్రస్తునకు ఆపరేషన్ నిమిత్తం బ్లడ్ అందజేసిన మైత్రి ఫౌండేషన్

మచిలీపట్నం:: ఆగస్టు 14: ఎల్లో సింగం న్యూస్




దివి తాలూకా ,అవనిగడ్డ పంచాయతీకి చెందిన %వీ% ఏకాంబర వెంకట భాస్కర్ కుమార్, %ఖుస్త్రవ% 54 , గత కొంతకాలంగా చక్కెర వ్యాధితో బాధపడుతూ ఎడమ కాలు పాదం చిటికెన వేలు గాయం మానకపోవడంతో అత్యవసరంగా స్థానిక మచిలీపట్నం ఆంధ్ర హాస్పిటల్ హాస్పిటల్ జాయిన్ చేయడం జరిగింది. వైద్య పరీక్షల అనంతరం చక్కెర శాతం పెరిగిపోవడం వలన అత్యవసరంగా ఆపరేషన్ చేసి ఎడమ కాలు పాదం వరకు తీయవలసి ఉంటుందని సూచించి %దీ%ం బ్లడ్ ఒక యూనిట్ ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు.కుటుంబ సభ్యులు అరుణ బ్లడ్ బ్యాంకు వారిని సంప్రదించగా %దీ% పాజిటివ్ బ్లడ్ స్టాక్ లో లేకపోవడం వల్ల మన ఉపాధ్యక్షులు కాసాని ప్రసాద్ అరుణా బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు తెలుపగా వెంటనే స్పందించి స్వచ్ఛందంగా వారే లైవ్ బ్లడ్ ఇవ్వడం జరిగింది. మన మైత్రీ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కాసాని ప్రసాద్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో బ్లడ్ ఏర్పాటు చేసినందుకు ఫౌండేషన్ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం. %వీ% ఏకాంబర భాస్కర్ కుమార్ కుటుంబ సభ్యులు రిలాక్స్ ప్రసాద్ మరియు మైత్రీఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

# అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

పార్వతీపురం మన్యం జిల్లా, ఎల్లో సింగం




: జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. గురువారం జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టరేట్ నుంచి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల తరుణంలో రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఎటువంటి సంఘటనలు జరగరాదని, ఎక్కడా ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఐదు రోజులు ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగిన తదుపరి చర్యలు తీసుకోవడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందుగా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనుమానస్పదంగా ఉండే కొండవాలు, నదీ పరివాహక, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను, పాడైన గృహాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అలాగే గర్భిణీలు, వయసు మీరిన వారిని సమీప ఆసుపత్రి లేదా అంగన్వాడీ కేంద్రాల్లో ఉంచాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి భోజన సదుపాయాలు కల్పించాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు, ఉరుములు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. ప్రచారం నిర్వహించినట్లుగా గ్రామ కార్యదర్శి విఆర్ఓ నుంచి సర్టిఫికేట్ తీసుకోవాలని అన్నారు. పిడుగులతో కూడిన వర్షాల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి మండల కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24%ఇ%7అందుబాటులో ఉండాలని తెలిపారు. కాజ్వేలు, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముందుగా గుర్తించి ప్రజలు దాటకుండా అధికారులు సిబ్బందితో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, గట్టి నిఘా పెట్టాలన్నారు. బలహీనంగా ఉన్న చెరువులు, కాల్వ గట్లను పరిశీలించి వాటిని ఇసుక బస్తాలతో పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులలో స్నానాలు, చేపల వేటకు, పశు వులను కడగడం, బట్టలు ఉతకడం వంటివి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్, విపత్తుల నిర్వహణ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యం, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్, డీఆర్ఓ కె.హేమలత, ఎస్డీసీ ఎస్.దిలీప్ చక్రవర్తి, డీఎఫ్ఓ పి. సింహాచలం, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగురవేయండి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి



ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగురవేయండి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి భారత దేశ ఐక్యతను చాటి చెప్పేందుకు ప్రధాని మోడీ పిలుపు మేరకు ఏ.పీ. సీ.ఏం. చంద్రన్న ఆదేశానుసారం రాష్ట్ర ప్రజలు అందరూ ఒక్కటిగా కలసి తమ తమ నివాస ప్రాంతాలలోని గృహాలుపై జాతీయ జెండాని ఎగురవేద్దాం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని,అభివృద్ధిలొ అంధ్రరాష్ట్రం గాడి తప్పినదని, ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, పేదరికం లేని నవ సమాజ నవ్యాంధ్ర నిర్మాణం కోసం మన రాష్ట్రం, మన భావి తరాలకు అభివృద్ధి కోసం పునాదిగా మన వంతుగా అంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా మన వంతుగా 116 రూపాయలుని ప్రతి ఒక్కరు తమ విధిగా ప్రభుత్వానికి అందించి నవ్యాంధ్రాన్ని నిర్మించి ప్రపంచ దేశాలులొనే మన రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా,ఆదర్శంగా నిలవాలని, తెలుగింటి ఆంధ్రుల ఆడపడచుగా కొరుతున్నానని మీ వంతుగా సహాయం అందించాలని బి.జే.పి.కుటుంబ సభ్యులకి కూడా తెలియపర్చాలని కోరారు

# కవిటిభద్రలో కేజీబివి కళాశాల అదనపు భవనానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం మన్యం జిల్లా,ఎల్లో సింగం

పార్వతీపురం మండలం, కవిటిభద్ర కేజీబీవీ జూనియర్ కళాశాలలో 2.12 కోట్లతో నిర్మించనున్న అదనపు వసతులు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య కోసం అధిక ప్రాధాన్యత నిస్తోందని, కళాశాలలు, పాఠశాలల్లో వసతులు మెరుగు పరుస్తున్నట్లు తెలియచేసారు. మానవవనరుల, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతగానో పాటుపడుతున్నారని తెలిపారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో విద్యాసంస్థల్లో వసతులు మెరుగుకు క్రుషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర వెల్లడించారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్ధులు ఘనస్వాగతం పలికారు. గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర గ్రామంలో సమస్యలను అడిగితెలుసుకుని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా



అధికారులు, స్కూలు సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బీసీల “చలో ఢిల్లీ “ని జయప్రదం చెయ్యండి



హైదరాబాద్: ఎల్లో సింగం

బీసీల హక్కుల సాధన కోసం, బీసీలకు రాజ్యాధికారం కోసం ఈనెల 18, 19 తేదీల్లో చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ ఆర్. కృష్ణయ్య గారు , ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు శ్రీ వై. నాగేశ్వరావు గారు , రాష్ట్ర ఇంచార్జి శ్రీమతి యలగాల నూకానమ్మ గారు, రాష్ట్ర కార్యదర్శి నల్లాన వెంకటకృష్ణ గిరిధర్ పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్ద ఎత్తున బీసీ నేతలు ఈ మహా ధర్నా కార్యక్రమానికి తరలి వెళు _న్నారని చెప్పారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న ఈ మహా ధర్నా మరియు సెమినార్ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రులు, ఎంపీలు, వివిధ రాష్ట్రాలకు చెందిన బీసీ నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, రిజర్వేషన్లలో మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని, బీసీల కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, కుల గణన తక్షణమే నిర్వహించాలని తదితర ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ మహా ధర్నా కార్యక్రమాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ నుంచి నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని కోరారు.

## కరకట్ట పై పోలీసుల శ్రమదానం



చల్లపల్లి ఎల్లో సింగం న్యూస్

చల్లపల్లి ఈదురు గాలులకు నడకుదురు కరకట్టపై విరిగిపడిన చెట్లను పోలీసు అధికారులు తొలగించారు. చల్లపల్లి మండల పరిధిలోని రాముడుపాలెం, నాదెళ్లవారిపాలెం, మోపిదేవి మండలపరిధిలోని కొత్తపాలెం తదితర ప్రాంతాల్లో కరకట్టపై చెట్లు విరిగిపడ్డాయి. ఆత్యవసరంగా కొన్నిచెట్లను యంత్రంతో కోసి రాకపోకలకు ఇబ్బందిలేకుండా చేసినప్పటికీ, మరికొన్ని చెట్లు అలాగే పడిఉన్నాయి. కరకట్టపై రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో విరిగిన చెట్లను తొలగించేందుకు పోలీసులే రంగంలోకి దిగారు. గురువారం సాయంత్రం చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది శ్రమదానం చేశారు. విరిగిపడి రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

## 20 టన్నుల యూరియాను బేతంచర్ల మండలానికి మంజూరు చేయించిన- డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకష్ రెడ్డి

ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం ఆగస్టు 14 ఎల్లో సింగం



బేతంచర్ల మండలంలో యూరియా అవసరం ఎక్కువగా ఉండటంతో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్‌తో చర్చించి, అదనంగా 20 టన్నుల యూరియాను బేతంచర్ల మండలానికి మంజూరు చేయించారు. ఈ యూరియాను ఈరోజు మండలంలోని రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేయడానికి డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్వయంగా బేతంచర్ల మండలంలోని కొలుములపల్లి గ్రామంలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారురైతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి తమ కృతజ్ఞతలు తెలుపుతూ, యూరియా కొరత సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు ప్రశంసలు వ్యక్తం చేశారు..

## కార్యకర్తలు కుటుంబాలకు వెన్నుదన్నుగా ఉంటాను...

### రంపచోడవరం ఏమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్





రంపచోడవరం ఆగస్టు 14( ఎల్లో సింగం ప్రతినిధి

పండు)పార్టీలో పనిచేసిన కార్యకర్తల కుటుంబాలకు ఆపదలో వెన్నుదన్నుగా ఉంటానని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం శిరీష దేవి అన్నారు. మండలంలో ఆమె గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాజీ హటాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న ఆమె వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మర్రిగూడెం గ్రామంలో వెన్నుపూస ఆపరేషన్ చేయించుకున్న శ్రీమంతుల సతీష్ భార్య త్రివేణి ని పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఆమె వెంట మాజీ ఎంపీ రామయ్య, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్, మండల ఎన్నికల పరిశీలకులు సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవలస ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా పూసపాటి అప్పలనరసింహ రాజు

విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగం న్యూస్

ఈ రోజు జొన్నవలస ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (%ూాజూ% ) అధ్యక్షులుగా శ్రీ పూసపాటి అప్పలనరసింహ రాజు (అప్పన్న బాబు) ప్రమాణస్వీకారం కార్యక్రమానికి శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం మరింత సమర్ధవంతంగా పనిచేయాలని అన్నారు.



# సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం

**-ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నాం..**

**-అన్నదాతకు అందలం వేసాం.. స్త్రీ శక్తి పథకానికి నేడు శ్రీకారం**

**-రైతుల ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న కార్మిక శాఖ మంత్రి సుభాష్**

రామచంద్రపురం,ఎల్లో సింగం

సంక్షేమ పథకాలు అమలు కేవలం కూటమి ప్రభుత్వముతోనే సాధ్యమని, ఆచరణలో అమలు చేసి చూపించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం రామచంద్రపురం మండలం హసనాబాద్ వద్ద రామచంద్రపురం నియోజవర్గంలోని రైతులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి తల పాగా చుట్టి.. రైతులతో మమేకమై ట్రాక్టర్ ను నడిపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్రాక్షారామం మార్కెట్ యార్డు వరకు సాగింది. అన్నదాత సుఖీభవ పథకం అందుకున్న రైతాంగం, కూటమి పార్టీ నాయకులు భారీగా తరలివచ్చి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ అన్నదాతలతో ముఖాముఖి నిర్వహించి రైతుల అభిప్రాయాలను, కూటమి ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చిందని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూదేశానికి అన్నం పెట్టే అన్నదాతలు సుఖ సంతోషాలతో ఉండాలని ఏడాదిలోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసామన్నారు. రైతే రాజు అనే నినాదానికి కూటమి ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే విధంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేలు, %పీఎం% కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6 వేలు వెరసి సంవత్సరానికి 20 వేలు చొప్పున ఆర్థిక సహాయం రైతులుకు అందచేస్తా మన్నారు. తొలి విడతగా 7 వేలు చొప్పున రాష్ట్రంలో 46 లక్షల 85, వేల 838 రైతుల ఖాతాలో రూ. 3,174 కోట్లు కేంద్ర, రాష్ట్ర నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఇది రైతుల పక్షాన కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని, 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, సబ్సిడీపై ఎరువులు, డ్రోన్ లు ఇచ్చామన్నారు. వ్యవసాయం సులభతరంగా ఉండేందుకు డ్రోన్లు సహాయంతో మందులు పిచికారి చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 26 వేల మంది రైతులకు 61 కోట్ల రాయితీ ఇచ్చామన్నారు. కిసాన్ డ్రోన్ ల కోసం 875 రైతు గ్రూపులకు 70 కోట్ల రాయితీలు ఇచ్చామన్నారు. నల్లబర్లీ పొగాకు రైతులకు చేయూతనిస్తూ 8 మిలియన్ కిలోలు కొనుగోలు చేసి రూ.273 కోట్ల చెల్లించామన్నారు.మామిడి, కోకో రైతులకు 184 కోట్లు లబ్ధి చేకూర్చామన్నారు.ఖరీఫ్ సీజన్లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 6 లక్షల మంది రైతుల దగ్గర కొనుగోలు చేసి రూ.8282 కోట్లు 24 గంటల లోపు చెల్లించామని, రబీ సీజన్లో 2 లక్షల మంది రైతుల దగ్గర 19.84 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రూ.4,575 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు.56 వేల మంది పాడి రైతులకు 50% రాయితీపై 5 వేల మెట్రిక్ టన్నుల



పోషకాహార మేత ఇచ్చా మన్నారు. వేటలేని కాలంలో ఇబ్బందులు పడుతున్న 1.30 లక్షల మంది మత్స్యకారులకు, వారికి ఇచ్చే భృతిని 20 వేలకు పెంచి రూ.258 కోట్లు చెల్లించామన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో విధాలుగా బాధలు పడ్డారని, కూటమి ప్రభుత్వ రాకతో అన్నదాతల కష్టాలు తొలగిపోయాయి అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమాన్ని కొనసాగిస్తూ.. కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు ఉండవల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల డాక్టర్ బాబు, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, గరికపాటి సూర్యనారాయణ, చింతపల్లి వీరభద్రరావు, పెద్ద ఎత్తున రైతులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట ప్రజలు విజయం సాధించారు

**- 30 ఏళ్ల తర్వాత ఒంటిమిట్ట లో ప్రజాస్వామ్యం గెలిచింది,**

**- ఒంటిమిట్ట గెలుపుతో అంబరాన్ని అంటిన సంబరాలు,,,**

**- 6 వేల పై చిలుకు ఓట్లతో టిడిపి ఘన విజయం,,**



విజయం తర్వాత కోదండ రాముణ్ణి దర్శించుకున్న మంత్రి మండిపల్లి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి, జడ్పిటిసి నాయకులు ముద్దుకృష్ణారెడ్డి, జనసేన నాయకులు అధికారికృష్ణ ఇది అందరి విజయం,వైసీపీ అరాచకానికి చెంపపెట్టు,,జగన్ కోట కాదు ఇది శ్రీరాముని అడ్డా,,,ఘన విజయం అందించిన ప్రజలకు మంచి చేసి మా హామీ నెరవేరుస్తాం,,కొందడ రాముని ఆశీస్సులతో ఒంటిమిట్ట ను అభివృద్ధి పథం లోఒంటిమిట్ట ను అభివృద్ధి పథం లో నడుపుతాం,,,ముఖ్య మంత్రి గారికి ఒంటిమిట్ట ప్రజలు కానుక అందించారు.అదే విధంగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం,,,జడ్పీటీసీ ఎన్నికల పార్టీ ల మధ్య జరగలేదు.అరాచకానికి అభివృద్ధి కి మధ్య జరిగిందిప్రజలు బాగా ఆలోచించి అభివృద్ధి కి పట్టం కట్టారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

# ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు వరం

**- బాదిత కుటుంబాలకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**



చిత్తూరు ఆగస్టు 14/ఎల్లో సింగం

ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరం లాంటిదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు నాలుగు లక్షల రూపాయలకు సంబంధించిన చెక్కులను గురువారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాల పాలిట కల్పవృక్షంగా పనిచేస్తుందని, కష్టాలలో ఉన్న వారికి సీ.యం.రిలీఫ్ ఫండ్ చిత్తూరు ఎంపీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాల పాలిట కల్పవృక్షంగా పనిచేస్తుందని, కష్టాలలో ఉన్న వారికి సీ.యం.రిలీఫ్ ఫండ్ సాంత్వనిస్తుందని తెలియజేశారు. చెక్కులను అందుకున్న బాధితులు కూటమి ప్రభుత్వానికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రెగ్యులర్ పిఒ కోసం ఎదురుచూపు

సీతంపేట ఆగస్ట్ 14 (ఎల్లో సింగం)

స్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఎవరన్నదిఉత్కంఠనెలకొంది.ఏడాదిగా ఇన్చార్జులతోనే నెట్టుకొచ్చిన వైనంఏడాదిగా సీతంపేట ఐటిడిఎ ఇన్చార్జి పిఒలతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో వెయిటింగ్లో యశ్వంత్ కుమార్ రెడ్డిపాలనా పరంగా కొన్ని సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. పాలనాపరంగాసొంత నిర్ణయాలు తీసుకొనే పరిస్థితి లేదు. గత ఏడాది సెప్టెంబర్ 9నపాలకొండ సబ్ కలెక్టరుగా సి. యశ్వంత్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినతర్వాత సీతంపేట ఐటిడిఎ పిఒగా 11 నెలలు ఇన్చార్జిగా పనిచేశారు. అయితేరెగ్యులర్ పిఒ మాదిరిగా పనిచేయడంతో ఐటిడిఎపై పట్టు సాధించడంతోమంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రభుత్వం ఇటీవల కొత్త సబ్ కలెక్టర్లనునియమించింది. ఇందులో భాగంగా ఈనెల 11న పాలకొండ సబ్ కలెక్టర్గా మస్వప్నిల్ జగన్నాథ్ పవర్ బాధ్యతలు స్వీకరించారు. అక్కడి నుంచి యశ్వంత్ కుమార్ రెడ్డి బాధ్యతల నుంచి తప్పుకున్నారు. దీంతోపాటు పిఒగా కూడాబాధ్యతలు నుంచి కూడా తప్పుకున్నారు. పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ పవర్ కు ఇంకా పిఒగా ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వలేదు. అంతేకాకుండాజిల్లా అధికారులు కూడా ఎటువంటి ఇన్చార్జి బాధ్యతలను ఎవరికీఅప్పగించలేదు. ఇంతవరకు (ఐదు రోజులుగా) పిఒగా నియమించకపోవడంఐటిడిఎ చరిత్రలో ఇదే ప్రథమం. ఇప్పటికీ యశ్వంత్ కుమార్ రెడ్డిని వెయిటింటిలిస్టులో పెట్టారే తప్ప, విజయవాడ జిఎడికె రిపోర్ట్ చేయాలని కూడా ఆదేశాలురానట్టు అని సమాచారం.ఇదిలా ఉండగా సీతంపేట ఐటిడిఎ పిఒగా కొత్తవారినినియమిస్తారా లేదా యశ్వంత్ కుమార్ రెడ్డిని కొనసాగిస్తారా అన్న సందిగ్ధంలోఅధికారులు ఉన్నారు. మరోవైపు యశ్వంత్ కుమార్ రెడ్డిని పిఒగాకొనసాగిస్తారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. సీతంపేట ఐటిడిఎ పరిధిలోసికిల్ సెల్ ఎనీమియా బాధితులకు అండగా



ఉండడం, పిజిఆర్ఎస్ఇన్చార్జి నియామకం లేకపోవడంతో ఉత్కంఠసమస్యలు పరిష్కరించడం, విద్య, వైద్యం రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం,పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో సీతంపేట ఐటిడిఎ ప్రథమస్థానంలోరావడంతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా కష్టపడ్డారు. ఇప్పటికే ఏజెన్సీలోబాగా పనిచేశారన్న పేరు తెచ్చుకోవడంతో గిరిజనులు కూడా పిఒగాకొనసాగాలని కోరుకుంటున్నారు. సీతంపేట ఐటిడిఎకు ఏడాదిగా రెగ్యులర్ పిఒలేకపోవడంతో పాలనాపరంగా ఇబ్బందులు తప్పలేదు. ఈనెల 16న పిఒఎవరన్నది ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రతి ఏడాదిసీతంపేట ఐటిడిఎలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పిఒ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించేవారు. ఈ ఏడాది పిఒ పోస్ట్ ఖాళీగా ఉండటంతో ఏ విధంగాఉత్సవాలు జరుగుతాయో చూడాల్సిందే.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in